http://www.agnidharanews.com

# అగ్నిధార

శనివారం 6 డిసెంబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# రికార్డ్ బ్రేక్..



**నాలుగు రోజుల్లో రూ. 600 కోట్ల సేల్స్**


**గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లిక్కర్ సేల్స్ 107 శాతం**

**నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి.**

**రెండేళ్లలో 71వేల కోట్ల అమ్మకాలు..**

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో చలి వాతావరణం జనాల్ని ముప్పుతిప్పలు పెడుతుతోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. అయితే, చలి వాతావరణంలోనూ మద్యం ప్రియులు వెనక్కుతగ్గటం లేదు. చిల్డ్ బీర్లు తాగి ఎంజాయ్ చేస్తున్నారు. నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది నాలుగు రోజుల్లో 4.26 లక్షల కేసుల బీర్లు మాత్రమే అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లిక్కర్ సేల్స్ 107 శాతం పెరిగాయి. - మిగతా3లో



## శాంతిపక్షానే భారత్..

- పుతిన్‌కు మోదీ స్పష్టీకరణ
- తటస్థంగా కాదు.. శాంతి వైపు ఉన్నాం
- ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుంది
- దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉంది
- చర్చల, దౌత్యం ద్వారా ఉక్రెయిన్ సంక్షోభానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని
- ఆ సంక్షోభానికి శాంతియుత పరిష్కారాన్ని ఆశిస్తున్నాం
- ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం

## మీరు ఆశీర్వదిస్తే
# ఢిల్లీని ఢీకొడతా

- మోదీ ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- తెలంగాణకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదు
- మళ్లీ అబద్దాలు చెబుతున్నారు..
- వైఎస్సార్ హయాంలో పేదలకు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించారు
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం 4 లక్షల50 వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మంజూరు చేసింది
- పేదల ఆత్మ గౌరవాన్ని పెంచడానికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం



వరంగల్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ధ్వజమెత ్తారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతానని హెచ్చరించారు. తనకు వయస్సు ఉందని, ఓపిక ఉందని కేంద్రాన్ని నిలదీస్తానని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నర్సంపేటలో సీఎం పర్యటించారు. రూ.508 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరెండం అన్నోళ్లు ఇంట్లో పండుకోక మళ్లీ అబద్దాలు చెబుతూ తిరుగుతున్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారు. అభివృద్ధి జరగాలంటే మంచి - మిగతా3లో



## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం

- మావోయిస్టుల సంచలన లేఖ
- హిడ్మాది పక్కా హత్య అని మావోయిస్టుల లేఖ
- దేవ్ జీ సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేసిన పార్టీ
- విజయవాడ వ్యాపారుల వల్లే హిడ్మా హత్య జరిగిందని వెల్లడి



## మమ్మల్ని క్షమించండి

- డిసెంబర్ 10 నుంచి యథావిధిగా సర్వీస్‌లు..!
- 'కొన్ని రోజులుగా విమాన సర్వీస్‌ల విషయంలో అంతరాయాలు చూస్తున్నాం.
- ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల్లో భారీగా ప్రయాణికులు నిరీక్షిస్తున్న అయోమయ పరిస్థితులు
- ఓవైపు నష్టాలు.. మరోవైపు ప్యాసింజర్స్ కష్టాలపై శుక్రవారం ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ కీలక ప్రకటన

# మళ్లా మన ప్రభుత్వమే వస్తది



- అన్ని కాలాలు మనకు అనుకూలంగా ఉండవు.. కష్టాలకు వెరవకూడదు
- " మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండయి
- కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తయి. వాటికి వెరవకూడదు
- తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి
- అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలె "

హైదరాబాద్

గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలిపారు. స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని అన్నారు. దళిత, గిరిజన, బహుజన, మహిళా వర్గాలకు కుల వృత్తులకు తాము అందించిన ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధికి అమలు చేసిన పథకాలు, పల్లె ప్రగతికి అందించిన ఆర్థిక సహకారం తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటు అందించాయని పేర్కొన్నారు. దార్శనికతతో తాను - మిగతా3లో




**కోకాపేట నియోపొలిస్ భూములతో**

## హెచ్ఎండీఏకు కాసుల వర్షం

**నేడు పూర్తయిన నాలుగో విడత వేలం**

**హెచ్ఎండీఏకు సమకూరిన రూ.3,862 కోట్ల ఆదాయం**

**ఎకరా రూ.77.75 కోట్లు పలికిన గోల్డెన్ మైల్ స్థలం**

హైదరాబాద్

హైదరాబాద్ శివారు ప్రాంతమైన కోకాపేటలోని నియోపొలిస్ భూముల నాల్గవ విడత వేలం ప్రక్రియ ముగిసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నియోపొలిస్‌లోని 15, 16, 17, 18, 19, 20 ప్లాట్‌లలోని భూములను నాలుగు విడతలుగా వేలం వేసింది. ఈ వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ.3,862 కోట్ల ఆదాయం సమకూరింది. నియోపొలిస్ స్థలాలకు అధిక డిమాండ్ ఉండటంతో వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థలు పోటీపడి భూములను దక్కించుకున్నాయి. శుక్రవారం జరిగిన వేలంలో 1.98 ఎకరాల - మిగతా3లో



## పాన్ మసాలాపై కొత్త సెస్సు..

- బిల్లుకు లోక్ సభ ఆమోదం
- పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు
- జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం
- సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

# శాంతిపక్షానే భారత్



**న్యూఢిల్లీ:** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ సపోర్ట్ ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు.

### ఇంధన భద్రత కీలకం


భారత్–రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా–రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు.

కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

### ఒకే కారులో మోదీ–పుతిన్.. ప్రపంచానికి స్ట్రాంగ్ మెస్సేజ్.

రెండు రోజుల పర్యటన కోసం భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం లభించింది. పాలెం ఎయిర్ పోర్టులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ పక్కనబెట్టి పుతిన్‌కు స్వాగతం పలికారు. పుతిన్ పర్యటనను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. పుతిన్ విమానం ఢిల్లీలో ల్యాండ్ కావడానికి ముందు ప్రముఖ ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధికంగా ట్రాక్ చేయబడిన విమానంగా పుతిన్ ప్రయాణించిన విమానం నమోదైంది. ఈ పర్యటనపై ప్రపంచ దేశాలు ఎంత దృష్టి సారించాయో అనడానికి ఇదే నిదర్శనం. ఈ క్రమంలో ఒక ఆసక్తికర దృశ్యం కనిపించింది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి బయలుదేరేటప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. ఇద్దరు ప్రపంచ నాయకులు ఇలా కలిసి ప్రయాణించడం అనేది భారత్–రష్యా స్నేహబంధం ఎంత బలంగా ఉందో చెప్పకనే చెబుతోంది. ఇద్దరు నాయకులు ఒకే వాహనంలో ప్రయాణించడం ఇదే మొదటిసారి కాదు. ఇది ఇద్దరు నాయకుల మధ్య వ్యక్తిగత బంధాన్ని, దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాన్ని సూచిస్తుంది. సెప్టెంబర్‌లో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశం సందర్భంగా కూడా మోదీ, పుతిన్ ఒకే వాహనంలో ప్రయాణించారు. ఆ సమయంలో అమెరికా భారత్‌పై భారీగా టారీఫ్స్ విధించింది. అటువంటి తరుణంలో మోదీ–పుతిన్ ఒకే కారులో వెళ్లడం.. ప్రపంచ దేశాలకు సరికొత్త సంకేతాన్ని పంపించినట్లు అయ్యింది. చైనాలో పుతిన్ కారు ముందు వెళ్లగా దానిని మోదీ కారు అనుసరించింది. కానీ ఇప్పుడు మాత్రం ఇద్దరు నాయకులు ప్రయాణించిన టయోటా ఫార్చ్యూనర్ కారు ముందు వెళ్లగా.. దానిని పుతిన్ కారు అనుసరించడం గమనార్హం.

# 87 లోన్ యాప్స్ తొలగింపు




**న్యూఢిల్లీ :** కరోనా తర్వాత సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. లక్షల మంది ఉద్యోగులు కోల్పోవడం, ఉపాధి తగ్గిపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతుంది. ఇందుకోసం అప్పులు చేయాల్సి వస్తోంది. బయట అప్పులు దొరకడం కష్టం కావడంతో సామాన్యులు ఆన్‌లైన్ లోన్ యాప్స్‌ను ఆశ్రయిస్తున్నారు. వీటిల్లో అధిక వడ్డీ, సర్వీస్ ఛార్జీల రూపంలో వేలకు వేలు వసూలు చేస్తున్నా దిక్కుతోచని పరిస్థితుల్లో డబ్బులు తీసుకుంటున్నారు. ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేకుండా సెకన్లలోనే డబ్బులు అకౌంట్లో పడుతుండటంతో లోన్ యాప్స్‌కు ఆదరణ పెరుగుతోంది. కానీ తిరిగి డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో రుణ దాతలను లోన్ యాప్స్ నిర్వహాకులు బ్లాక్‌మెయిల్ చేయడం, వేధించడం లాంటివి చేస్తున్నారు. వీరి బాధ తట్టులేక ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు కూడా ఉన్నారు. ఈ క్రమంలో లోన్ యాప్స్ ఆగడాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 87 అక్రమ లోన్ యాప్‌లను బ్యాన్ చేసింది. డేటా దుర్వినియోగంతో పాటు మోసం, వేధింపులకు పాల్పడుతున్నారనే కారణంతో వాటిపై నిషేధం విధించింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఐటీ చట్టంలోని 2000లోని 69ం సెక్షన్ల ఆధారంగా బ్యాన్ విధించినట్లు తెలిపింది. ఈ విషయాన్ని కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా లోకసభలో అధికారికంగా ప్రకటించారు. బ్యాన్ చేసిన వాటిల్లో ఆర్‌బీఐ అనుమతితో నడుస్తున్న యాప్‌లు కూడా ఉన్నాయి. బలవంతంగా రుణ దాతల నుంచి వసూలు చేయండం, దోపిడీకి పాల్పడటంతో ప్రజల ఆందోళనలను తొగించేందుకు అక్రమ కార్యకలాపాలకు పాల్పడే యాప్‌లను తొలగించారు. నిరంతరం లోన్ యాప్‌లపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని మల్హోత్రా తెలిపారు. లోన్ యాప్స్‌పై కంపెనీల చట్టం 2013 ప్రకారం విచారణ, ఖాతాల తనిఖీ, వివరణాత్మక దర్యాప్తులతో సహా చర్యలు క్రమం తప్పకుండా తీసుకుంటామని వివరించారు. కంపెనీల చట్టం, 2013 కింద ఏదైనా ఉల్లంఘించినట్లు నిరూపితమైతే చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని నొక్కి చెప్పారు.

# మళ్లీ ఉగ్రవాద దాడులు.. దేశం లో హైఅలర్ట్

**న్యూఢిల్లీ :** దేశంలో ఉగ్ర కార్యకలాపాలు చాపకింద నీరులా పెరుగుతున్నాయి. వేర్వేరు ఘటనలు వరుసగా బయటపడుతున్నాయి. అయితే అన్ని ఘటనలకూ ఒకే లింక్ ఉన్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 6 లేదా జనవరి 26 తేదీలను లక్ష్యంగా ఉగ్రవాద విజృంభణలు సాగుతున్నట్లు తెలుస్తోంది. బెంగాల్ నుంచి గుజరాత్ వరకు, ఢిలీ, కశ్మీర్, ఫరీదాబాద్, రాజస్థాన్ వంటి ప్రాంతాలలో పేలుళ్ల కోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాద కార్యకర్తలు విడివిడిగా ఉన్నా, ఉత్తర భారతదేశంలో భారీ అగ్ని సృష్టించేందుకు సన్నాహకాలు చేస్తున్నారని అనుమానాలు ఉన్నాయి. అల్ ఫలా యూనివర్సిటీ పరిధిలో ఉగ్ర డాక్టర్లు ఇస్తున్న సమాచారంతో ఇంటలిజెన్స్, పోలీసులు, భద్రతాదళాలు ఉగ్ర లింకులు, ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నవారి కోసం వెతుకుతున్నారు. సారంపూర్‌లో జైష్ ఎ మహ్మద్ మహిళా విభాగాన్ని నిర్వహించే ఉగ్ర మహిళా డాక్టర్ పట్టుబడింది. నూహూ ప్రాంతంలో ఉగ్రులకు అవాంతరం కల్పించేవారు అడ్వకేట్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, మత బోధకులు కూడా ఉన్నారు. గుజరాత్‌లో రిసిన్ అనే విష పదార్థాలను ఆహార, ప్రసాదాలపై కలిపే ప్రయత్నం జరిగింది. రాజస్థాన్‌లో నంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా పట్టుకున్న వాహనంలో 981 జిలిటెన్ స్టిక్స్, 93 డిటోనేటర్స్, పీజ్ వైర్లు, టైమర్లు కనుగొన్నారు. అల్ ఫలా యూనివర్సిటీ పరిధిలో 2,900 కిలోల పేలుడు పదార్థాలు దొరికాయి. ఒక ఉగ్రవాది పేలుడు పదార్థాలు తరలిస్తూ ఢిల్లీ ఎర్రకోట వద్ద పేల్చుకున్నాడు. ఈ ఉగ్ర కార్యకలాపాలకు పాకిస్తాన్ ఐఎస్ఐ సపోర్ట్ చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. తుర్కీ, ఖతర్ వలె దేశాల పేర్లతో ఐఎస్ఐ హ్యాండిల్ చేస్తోంది. బంగ్లాదేశ్ మద్దతులో కూడా ఉగ్రవాద చర్యలు పెరుగుతున్నాయి. అందరి లక్ష్యం డిసెంబర్ 6 లేదా జనవరి 26 దేశంలో విధ్వంసం సృష్టించడమే అని తెలుస్తోంది. రాజస్థాన్‌లో ఒసామా ఉమర్, ఖాసీం మౌలానా వంటివారు యువతను ఉగ్రవాద వైపు మళ్లిస్తున్నారు. మహారాష్ట్ర గ్రామాల పేర్ల మార్పు, హైదరాబాద్ నుంచి బిహార్‌కు పేలుడు సరుకుల రవాణా వంటి సంఘటనలు దేశంలో వివిధ చోట్ల ఉగ్రమూలాలకు ఆధారం.



## మమ్మల్ని క్షమించండి..



ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. వందల సంఖ్యలో సర్వీస్‌ల రద్దుతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్న వేళ.. కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల్లో భారీగా ప్రయాణికులు నిరీక్షిస్తున్న అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు నష్టాలు.. మరోవైపు ప్యాసింజర్స్ కష్టాలపై శుక్రవారం ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ కీలక ప్రకటన చేశారు. ఊహించని అంతరాయానికి తమను క్షమించాలని కోరిన ఆయన.. శుక్రవారం ఒక్కరోజే వెయ్యికిపైగా విమానాలు రద్దు చేశామని వీడియో మెసేజ్ విడుదల చేశారు. 'కొన్ని రోజులుగా విమాన సర్వీస్‌ల విషయంలో అంతరాయాలు చూస్తున్నాం. అప్పటి నుంచి ఈ పరిస్థితి మరింత జఠిలంగా మారింది. డిసెంబర్ 5, శుక్రవారం మాత్రం సర్వీస్‌లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఒక్కరోజే 1000కి పైగా విమానాలను రద్దు చేశాం. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందుకు నా తరఫున, మా సంస్థ ఇండిగో తరఫున మీఅందరికీ క్షమాపణలు తెలియజేస్తున్నా. సర్వీస్‌లు ఆలస్యంగా నడవడం, పలు విమానాలు రద్దు కావడంతో చాలామంది కష్టాలు పడుతున్నారు. ఇండిగోలో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి కనీసం పది రోజులు పట్టేలా ఉంది. డిసెంబర్ 10–15 వరకూ సర్వీస్‌లు యథావిధిగా నడిచే అవకాశముంది' అని పీటర్స్ పేర్కొన్నారు.

### కంట్రోల్ రూమ్ నంబర్లు ఇవే

విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభం, విమానాల రద్దుతో నెలకొన్న పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. పలు విమానాశ్రయాల్లో వందలాది మంది ప్రయాణికులు పడిగాపులు కాస్తున్న వేళ సమస్య మూలాలు తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. అంతేకాదు ప్రయాణికులు, వారి ఆత్మీయుల సౌలభ్యం కోసం 24ఐ7 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. దేహాల నివృత్తి కోసం 011-24610843, 011-24693963, 096503-91859 నంబర్లకు డయల్ చేయాలని సూచించింది. ఇండిగో సంక్షోభం ఫలితంగా.. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లే అన్ని దేశీయ విమానాలు ఇవాళ అర్ధరాత్రి వరకూ రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. సంపౌర విమానయాన సంస్థ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ విమానాల సర్వీస్‌లను క్రమబద్ధీకరించడంపై గురి పెట్టింది. ఇండిగోలో నెలకొన్న సంక్షోభంతో విమాన టికెట్ ధరలకు రెక్కలొచ్చాయి. ఇతర విమానయాన సంస్థలు టికెట్ ధరలను భారీగా పెంచాయి. దీంతో ప్రయాణికుల విమాన ప్రయాణం మరింత భారంగా మారింది. ఇవాళ ఢిల్లీ–ముంబై, ముంబై–ఢిల్లీ మార్గంలో విమాన టికెట్ ధర ఏకంగా రూ.60 వేలుగా (రౌండ్ ట్రిప్) ఉంది. అదే వన్‌వే అయితే రూ.35,000గా చూపిస్తోంది. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో ఇది ఒకటి. దీంతో విమాన టికెట్ ధరలను విమానయాన సంస్థలు భారీగా పెంచాయి.

## పాన్ మసాలాపై కొత్త సెస్సు..



పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు–2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010–14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం



మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతిపై ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సంచలన విషయాలు వెల్లడించింది. కమిటీ కార్యదర్శి వికల్ప్ పేరుతో విడుదల చేసిన ఓ లేఖలో, హిడ్మాది ఎన్‌కౌంటర్ కాదని, అది పక్కా ప్రణాళికతో చేసిన హత్యేనని ఆరోపించింది. హిడ్మా ఆచూకీని దేవ్ జీ పోలీసులకు చెప్పారన్న వార్తలను పార్టీ తీవ్రంగా ఖండించింది. "దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి మాతోనే ఉన్నారు. వారు లొంగిపోయేందుకు ఎలాంటి ఒప్పందం చేసుకోలేదు. హిడ్మా సమాచారాన్ని దేవ్ జీ పోలీసులకు చెప్పారనేది పూర్తిగా అవాస్తవం" అని లేఖలో స్పష్టం చేశారు. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులు కారణమని, వారిలో అడవి నుంచి బయటకు వచ్చిన కోసాల్ అనే వ్యక్తి ప్రధాన సూత్రధారి అని పేర్కొన్నారు. అతనితో పాటు విజయవాడకు చెందిన ఓ కలప వ్యాపారి, ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ ఉన్నారని ఆరోపించారు. చికిత్స నిమిత్తం అక్టోబర్ 27న హిడ్మా సదరు కలప వ్యాపారి ద్వారా విజయవాడకు వెళ్లాడని, ఈ సమాచారం పోలీసులకు చేరడంతోనే హిడ్మాతో సహా 13 మందిని పట్టుకుని హత్య చేశారని మావోయిస్టు పార్టీ తెలిపింది. ఈ హత్యలను కప్పిపుచ్చుకునేందుకే మారేడుమిల్లి, రంపచోడవరం ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్ జరిగినట్టు కట్టుకథ అల్లారని ఆరోపించింది. ఇది కేవలం ఏపీ పోలీసుల ఆపరేషన్ కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్ అని లేఖలో పేర్కొంది. వారి ఆశయాలను ముందుకు తీసుకెళతామని శపథం చేస్తున్నట్లు మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది.

# ప్లానింగ్ పక్కా..



**హైదరాబాద్ :** ఫ్యూచర్ సిటీలో ఏ రంగంలోనైనా సరే పెట్టుబడులు పెట్టేలా ఇన్వెస్టర్లను తెలంగాణ సర్కారు ఆకర్షిస్తోంది. వ్యూహాత్మక కార్యాచరణను అమలు చేస్తోంది. దాదాపు 3 నెలల పాటు కసరస్తు చేసిన రూపొందించిన ఫ్యూచర్ సిటీ 4.0 ఫార్ములాను ప్రపంచం ముందు ఆవిష్కరించనుంది. డిసెంబరు 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047కు అనేక మంది దిగ్గజాలు రానున్నారు. అనేక పరిశ్రమల అధినేతలతో పాటు ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లను తెలంగాణ సర్కారు ఒకే వేదికపైకి తీసుకురానుంది. సదస్సుకు 4,800 మందికి ఆహ్వానాలు పంపింది. చాలా మంది ప్రముఖులు సదస్సుకు వచ్చేందుకు అంగీకరించారు. 2,000 వేల మందికిపైగా అతిథులు వస్తారని సర్కారు అంచనా వేస్తోంది. కాగా, ఫ్యూచర్ సిటీలో 70 ఎకరాల విస్తీర్ణంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మించే ఛాన్స్ ఉంది. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు సినీ ప్రముఖులు కూడా రానున్నారు. సల్మాన్ ఖాన్, అజయ్ దేవగణ్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే ఆసక్తి చూపారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ స్టూడియోలను ఏర్పాటు చేయాలని సల్మాన్ భావిస్తున్నారు. ఇప్పటికే దీనిపై సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. అజయ్ దేవగణ్ కూడా అత్యాధునిక ఫిల్మ్ స్టూడియో, ఫిల్మ్ సిటీని అభివృద్ధి చేయాలనుకుంటున్నారు. సంగీత దర్శకుడు కీరవాణి 90 నిమిషాల పాటు సంగీత కచేరి ఇవ్వనున్నారు.

గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరిస్తుంది. సదస్సుకు గౌతమ్ అదానీ, అనంత్ అంబానీ, ఎరిక్ స్పైడర్ ఆనంద్ మహీంద్రా వంటి వారు కూడా వచ్చే అవకాశం ఉంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లోనే ప్రప్రథమంగా నెట్ జీరో కార్బన్ సిటీగా ఫ్యూచర్ సిటీని రూపుదిద్దనున్నారు.

అనుమతులు మస్ట్

న్యూ ఇయర్ వేడుకలకు చాలామంది ఇప్పటి నుంచే ప్లాన్‌లు వేసుకోవడం మొదలుపెట్టారు. భారీ సెలబ్రేషన్స్ నిర్వహించుకోవాలంటే ఆ మాత్రం ప్లానింగ్ ఉండాలి. సాధారణంగా డిసెంబర్ 31న సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు వేడుకలు చేసుకుంటారు. కొన్ని చోట్ల సమయం మించిపోయినప్పటికీ సెలబ్రేషన్స్ కొనసాగుతూనే ఉంటాయి. ఇతరులకు ఇబ్బంది కలుగుతుందన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా చాలా మంది నానా హంగామా చేస్తారు. డీజే సౌండ్స్‌తో హోరెత్తిస్తుంటారు. మద్యం తాగి కేకలు వేస్తూ వింత జీవుల్లా ప్రవర్తిస్తారు. ఇటువంటి వారిని అదుపుచేసేందుకు పోలీసులు ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తుంటారు. న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకోవాలనుకుంటే పర్మిషన్ తీసుకోవాల్సిందేనని పోలీసులు మళ్లీ చెప్పారు. డిసెంబర్ 31న నిర్వహించే సెలబ్రేషన్స్‌కు ముందస్తు అనుమతులు తప్పనిసరని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి తెలిపారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీల నిర్వాహకులు ఈ నెల 21 లోపు ఇ-ఎఎజూఎబ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తినిలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ సమయం తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరు. టికెట్ ఈవెంట్లకు కమర్షియల్/టికెటెడ్ ఫామ్ ఆప్షన్ ఉంటుంది. కాగా, న్యూ ఇయర్ హోటళ్లు, పబ్బులు, ఈవెంట్ల నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలను కూడా పోలీసులు విడుదల చేయనున్నారు. ఇక న్యూఇయర్ పేరుతో డ్రగ్స్ తీసుకుంటే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు.

# కాలేజీలపై ఫెనాల్టీల భారం..




**హైదరాబాద్ :** విద్యాసంవత్సరం మొదలైందంటే చాలు.. డీఐఈవో (డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్)లు ఆడిందే ఆట, పాడిందే పాట. జిల్లాల్లోని జూనియర్ కాలేజీలపై పెత్తనం వారిదే. అనుమతులు, తనిఖీల్లో వారి పర్యవేక్షణ ఉంటుం ది. ఇదే వారికి కాసులు కురిపిస్తున్నాయి. ఇంటర్ బోర్డు నిబంధనలు ప్రైవేట్ కాలేజీలకు శాపంగా మారితే, డీఐఈవోలకు మాత్రం కాసుల వర్షం కురుపిస్తున్నాయనే ఆరోప ణలున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంలో అఫిలియేషన్ కోసం ఇంటర్ బోర్డుకు జూనియర్ కాలేజీలు దరఖా స్తు చేసుకోవాల్సి ఉంటుంది. కాలేజీల నిర్వహణకు ఇంటర్ బోర్డు నుంచి గుర్తింపు రావాలంటే ఆ కళాశాల భవన రిజిస్ట్రేషన్ డీడ్ లేదా లీజు డీడ్, అప్రూవ్డ్ బిల్డింగ్ ప్లాన్, ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీ, మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ, కార్పస్ ఫండ్, స్ట్రక్చరల్ సౌండ్‌నెస్, శానిటరీ సర్టిఫికెట్‌లతోపాటు బోధనా సిబ్బంది డాక్యుమెంట్లు, ఆటస్థలం డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. ఈ అన్నిరకాల అనుమతులు వివిధ శాఖల నుంచి తప్పనిసరిగా ఉండాల్సిందే. అప్పుడుగానీ ఆయా కాలేజీలకు ఆ విద్యాసంవత్సరం అడ్మిషన్లు చేపట్టడానికి ఇంటర్ బోర్డు అధికారులు గుర్తింపు ఇవ్వరు. సరిగ్గా ఈ నిబంధనలే కొంత మంది డీఈవోలకు వరంగా మారాయి. దరఖాస్తుతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల్లో కీలకమైనవి ఫైర్ ఎన్‌వోసీ, మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ, శానిటరీ సర్టిఫికెట్‌లు. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 1,460 ప్రైవేట్ కాలేజీలు అఫిలియేషన్‌కు దరఖాస్తు చేసుకున్నాయి. అక్టోబర్ వరకు 1,368 కాలేజీలకు గుర్తింపు ఇచ్చేశారు. ఇంకా దరఖాస్తు పెండింగ్‌లో ఉన్న కాలేజీలు పదుల సంఖ్యలోనే ఉంటాయి. మొత్తం కాలేజీల్లో 200 వరకు ప్రైవేట్ కాలేజీలు గృహ, వాణిజ్య సముదాయా(మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ)లో నడుస్తున్నాయి. 6-15 మీటర్లలోపు ఎత్తున్న భవనాలైతే అవసరమైన అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. 15 మీటర్ల కంటే మించితే అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ జారీచేయాలి. ఈ తరహా కాలేజీలు 90 శాతం హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా పరిధిలోనే ఉన్నాయి. అయితే ఇటువంటి కాలేజీలకు అఫిలియేషన్ ఇవ్వాలంటే అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ సర్టిఫికెట్ జారీచేయాల్సి ఉంటుంది. ఈ సర్టిఫికెట్ లేకపోవడంతో కొన్ని కాలేజీల దరఖాస్తులను ఇంటర్ బోర్డు అధికారులు తిరస్కరిస్తున్నారు. తరహా కాలేజీల అనుమతులకు సంబంధించిన ఫైళ్లు ఇటు ఇంటర్ బోర్డులో, అటు సచివాలయంలో ఇంకా పదుల సంఖ్యలో ఉన్నాయి. వీటికి అనుమతులివ్వాలంటే పలువురు అధికారులు రూ.లక్షల్లో అమ్యా మ్యాలు అడుగుతున్నట్లు ఓ కళాశాల యజమాని తెలిపారు. దీంతోపాటు అనుకోని పరిస్థితుల్లో కాలేజీ భవన యజమానితో మనస్పర్ధలు వచ్చి నిర్దాక్షిణ్యం గా రెంటల్ కాలేజీ బిల్డింగ్‌ను యాజమాన్యాలు ఖాళీచేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో వేరే మండలంలో ఆ కాలేజీను షిఫ్ట్ చేయాలంటే ప్రైవేట్ కాలేజీల యా జమాన్యాలకు తలనొప్పిగా మారింది. అధికారులు అనుమతులివ్వకపోగా వారు అడిగినంత ముట్టజెప్పాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేది లేక వారు ఎంతోకొంత ఇస్తే తీసుకోకపోగా పలువురు డీఐఈవోలు కాలేజీల యాజమాన్యాలతో బేరసారాలు ఆడుతున్నట్టు ఆరోపణలున్నాయి. ఇంటర్ బోర్డు విధించే ఫెనాల్టీలతో చిన్నా చితక ప్రైవేట్ కాలేజీలు కుదేలు అయ్యే పరిస్థితి ఉంది. ఆర్థికభారం తడిచి మోపెడవుతున్నది. ఎన్‌వోసీ, శానిటరీ తదితర సర్టిఫికెట్ల కోసం సంబంధిత శాఖలకు దరఖాస్తు చేసుకుని, ఆ సర్టిఫికెట్ జారీ అయ్యే క్రమంలో జాప్యమవుతోంది. దీంతో అఫిలియేషన్, షిఫ్టింగ్, పరీక్ష ఫీజు పేర్లతో ఇష్టానుసారంగా ఫెనాల్టీలను విధిస్తున్నారని పలు ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. అఫిలియేషన్‌కు రూ. లక్ష, అనాథరైజ్డ్ షిఫ్టింగ్‌కు రూ. 5 లక్షల నుంచి ఆపైన లేట్ ఫీజును విధిస్తున్నారు. ఇవి చెల్లించినా.. అధికారులకు అనధికారికంగా 'ఫీజులు' చెల్లించుకోవాల్సిందే. కాలేజీల షిఫ్టింగ్‌కు కూడా రూ. లక్ష నుంచి లక్షన్నర ముడుపులు అడుగుతున్నట్లు సమాచారం. ఇక ఎన్‌వోసీ జారీకి అంతకుమించి రెండు రెట్లు అడుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇది ఇంటర్ బోర్డు స్థాయిలో మాత్రమే. సచివాలయం స్థాయిలో అయితే అఫిలియేషన్, ఎన్‌వోసీ, మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ, షిఫ్టింగ్‌కు కోసం భారీస్థాయిలో ముడుపులు ముట్టజెప్పాల్సి వస్తోందని ఆరోపణలున్నాయి. సర్టిఫికెట్లు లేవని దరఖాస్తును రిజక్ట్ చేసిన అధికారులు, ఫెనాల్టీలు ఎందుకు వేస్తున్నారని పలు కాలేజీల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. పైగా ఏమైనా దరఖాస్తుల కోసం సంబంధిత శాఖకు అర్జీ పెట్టుకుంటే, ఆ సర్టిఫికెట్ వచ్చేలోపు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ముగుస్తోంది. ఆతర్వాత ఫెనాల్టీతో విద్యార్థుల ఫీజును కాలేజీలు భరించాల్సి వస్తోంది. ఉదాహరణకు ఒక కాలేజీలో 500 మంది విద్యార్థులుంటే.. ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున లేట్ ఫీజు కట్టాలన్నా రూ. 2.50 లక్షలు అవుతోంది. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటే ఇది ఇంకా ఎక్కువనే. ఇలా ఇష్టానుసారంగా అనుమతుల పేరుతో వసూళ్లు, ఫెనాల్టీలను విధించడం ద్వారా ఆర్థికంగా చితికిపోవాల్సి వస్తున్నదని కాలేజీల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తూకంలో తేడాలు... భగ్గుమంటున్న అన్నదాతలు

**హైదరాబాద్ :** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని చెప్తున్న మరోవైపు అధికారులు ఆచరణలో విఫలమవుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరను అందిస్తామని భరోసా ఇచ్చిన కార్యాచరణ లో మాత్రం అమలు చేయడం లేదు. సకాలంలో రైతుల ధాన్యానికి తూకం జరగకపో వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యాన్ని ఎండలో ఆరబోసాం.. తూకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ధాన్యానికి సకాలంలో తూకం జరుగకకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల నుంచి ధాన్యాన్ని ఆరబోసుకొని కూర్చున్నా ధాన్యానికి తూకం వేయడం లేదు. స్థానిక సింగిల్ విండో అధికారులు ఏమాత్రం పట్టనట్టు వివరిస్తున్నారు. ఈ విషయమై అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని రైతులు బోరుమంటున్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చింది కానీ సకాలంలో రైతుల ధాన్యానికి తూకం వేయడం లేదు. అధికారులు ఇలా వచ్చి అలా వెళ్ళిపోతున్నారే కానీ రైతుల పరిస్థితిని పట్టించుకోవడంలేదని వారు మండి పడుతున్నారు. తాడ్వాయి మండలంలోని నందివాడ, కృష్ణాజివాడి, బ్రాహ్మణపల్లి, తాడ్వాయి గ్రామాల్లో రైతులు కల్లాల్లో దాన్యాన్ని ఆరబోసి తూకం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అధికారులు సకాలంలో స్పందించి వెంటనే తూకం వేయాలని రైతులు కోరుతున్నారు. తమ ధాన్యాన్ని ఆరబోసుకొని తూకం కోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పుడు వచ్చి తమ ధాన్యానికి తూకం వేస్తారని ఆరాటపడుతున్నారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలలో అధికారులు తూకం వేసిన ధాన్యాన్ని తరలించడం లేదు. దీంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళలో ధాన్యం వద్దకు వెళ్లి అక్కడే పడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని తూకం వేసి ఇక్కడి నుంచి తీసుకువెళ్లాలని రైతులు కోరుతున్నారు. అధికారులు ధాన్యానికి తూకం వేసిన తీసుకువెళ్లడం లేదు. తూకం వేసి ఎనిమిది రోజులు అవుతుంది. దాన్యాన్ని ఇక్కడి నుంచి తీసుకువెళ్లడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే ధాన్యాన్ని ఇక్కడి నుంచి తరలించాలి.=

## మీరు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతా..

-మొదటిపేజీ తరువాయి

సర్పంచ్‌ను ఎన్నుకోండి. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్వార్టర్‌కో, హాఫ్‌కో, పుల్లుకో ఓటు వేయొద్దు. ఎన్నికల్లో పైసలు ఖర్చు చేయొద్దు, ప్రజల మనసుతో గెలవాలి. గ్రామాల్లో ఉండే యువకులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేయండి. గ్రామాల్లో సర్పంచులు మంచోళ్లను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుంది. వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎనాడైనా ఆలోచించారా..? తెలంగాణలో హైదరాబాద్ మినహా ఎక్కడా ఎయిర్‌పోర్ట్ నిర్మించాలన్నా ఆలోచన కేసీఆర్‌కు రాలేదు. మార్చి 31వ తేదీలోపు వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభిస్తాం. గడీల పాలనను ప్రజలు కూలగొట్టారు. పదేళ్లలో గత పాలకులు మాత్రమే భారీగా ఆస్తులు సంపాదించారు. వాళ్లు ఆకాశానికి ఎదిగారు తప్ప.. ప్రజలను పట్టించుకోలేదు. వరి పండించండి.. ప్రతిగింజ మేం కొంటాం. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో అందజేసిన తెలంగాణను.. కేసీఆర్ అప్పులపాలు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారు. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందజేశాం. వచ్చే ఏప్రిల్‌లోపు నర్సంపేటకు 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం..**

'హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. రేషన్ ఇవ్వాలంటే గజ్వేల్‌లో ఫాంహౌస్ రాసిచ్చినట్లుగా కేసీఆర్ ఫీలయ్యారు. కోటి పది లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మూడు కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. ఏపీ కంటే అధికంగా వడ్లు పండించిన రాష్ట్రం తెలంగాణ. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదన్నారు కానీ రైతులకు 24గంటల విద్యుత్ ఇస్తున్నాం. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వరి పండించాలని చెప్పాం. ప్రపంచానికే పౌరుషాన్ని చాటిన వీరవనితలు సమ్మక్క - సారలమ్మ. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నాం. ఏ ఊళ్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారో అక్కడే బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి... మేము ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దగ్గర ఓట్లు అడుగుతాం. తరతరాలుగా కుల వృత్తుల బతుకులు మార్చలేదు... చదువు ఒక్కటే పిల్లల భవిష్యత్తు మార్చుతుంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం..**

ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇస్తాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరలు అందిస్తున్నాం. కోటిమంది ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం. ఇందిరమ్మ చీరలకు ఎంత ఖర్చయినా భరిస్తాం. త్వరలో మహిళల ఉత్పత్తులు ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు చేసేలా చర్యలు చేపడతాం. పేదబిడ్డలకు నాణ్యమైన చదువు అందించే బాధ్యత మాది. త్వరలోనే 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తాం. నిరుద్యోగులు బాగా చదవండి.. ఉద్యోగాలు సాధించండి. గ్రామాల్లో రాజకీయ కక్షలకు యువత బలికావొద్దు. గ్రామాల్లో రూ.20 వేల కోట్లతో రోడ్లు వేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మల్లా మన ప్రభుత్వమే వస్తది

-మొదటిపేజీ తరువాయి

సీఎంగా చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా తాను దత్తత తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు శుక్రవారం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారిని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి, గ్రామస్తుల సమష్టి మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించిన కేసీఆర్ వారికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తన వద్దకు వచ్చిన గ్రామస్తులను గుర్తుపట్టి పేరు పేరునా పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో గొప్పగా వర్ధిల్లిన గ్రామాల పరిస్థితిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా దిగజారిన పరిస్థితిని, గ్రామస్తులు కేసీఆర్ దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. నాడు విద్యుత్, సాగునీరు సహా వ్యవసాయాభివృద్ధికి కేసీఆర్ ముఖ్యమంత్రిగా అందించిన సహకారం, పల్లె ప్రగతికి కేసీఆర్ ప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేసిన నిధులు, గొల్ల కురుమ, ముదిరాజ్ బెస్త, గౌడ, పద్మశాలి సహా చాకలి, మంగలి సబ్బండ కుల వృత్తులకు, దళిత బహుజన గిరిజన మహిళల కోసం ప్రత్యేకంగా అమలుచేసిన పథకాలు, అందించిన ఆర్థికసాయం గురించి చర్చిస్తూ స్మరించుకున్నారు. క్రమం తప్పకుండా ఆసరా సహా సకల రకాల పింఛన్లు అందిన ఆర్థిక సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంత గొప్పగా ఫరిడవిల్లిందో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఒక గ్రామస్తుడు మాట్లాడుతూ%ॅ% "సార్ తమరి హయాం మా పల్లెలకు సువర్ణ యుగం. ఇప్పుడేముంది సార్. గోస మిగిలింది. అన్ని కులాలు అరిగోస పడుతున్నయి. ఏదైనా.. పోగొట్టుకున్నంకనే అర్థమైతది.. సార్. మీరు వున్నప్పుడు తెల్వలె మీ విలువ.. ఇప్పుడు అర్థమైతాంది. మల్ల మీరొస్తే తప్ప తెలంగాణ పల్లెలకు మునుపటి కళ రాదు.. మల్ల మీరే రావాలే.. వస్తరు.. కాంగ్రెస్ ప్రభుత్వంల ఇగ మాగ్గూడ రొండెండ్లకే సరిపోయింది సార్" అని అన్నారు. కాగా ఆయన వివరించినప్పుడు బాధతో పాటు నవ్వులు విరిశాయి. అందుకు సమాధానంగా మాట్లాడిన కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు.

" మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండయి. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తయి. వాటికి వెరవకూడదు. మల్లా మన ప్రభుత్వమే వస్తది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి. అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలె " అని గ్రామస్తులకు కేసీఆర్ సూచించారు. " ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలి. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన పల్లె అభివృద్ధికి పాటుపడాలి. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దు.." అని కేసీఆర్ తెలిపారు . జాతీయ, అంతర్జాతీయంగా పల్లెల ప్రగతి కోసం గొప్ప వ్యక్తులు చేసిన కృషి గురించి కేసీఆర్ వివరించారు. బంగ్లాదేశ్‌కు చెందిన సామాజిక ఆర్థికవేత్త, స్వయం సహాయక బృందాల ఏర్పాటుకు స్ఫూర్తిదాత, ప్రొఫెసర్ యూనిస్‌తో పాటు మన దేశానికే చెందిన అన్నా హజారే లాంటి దార్శనికుల గురించి వారి కృషిని వివరించారు. వారిని ఆదర్శంగా తీసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ పల్లెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన ఎర్రవెల్లి గ్రామ సర్పంచ్ నారన్నగారి కవితా రామ్మోహన్ రెడ్డి దంపతులు, ఆ గ్రామ ఉప సర్పంచ్ ఎడ్మ సబితా కరుణాకర్ సహా వార్డు మెంబర్లు, నర్సన్నపేట గ్రామ సర్పంచ్ గిలక బాల నర్సయ్య సహా ఇరు గ్రామాలకు చెందిన ప్రముఖులు సమావేశంలో హాజరయ్యారు. వారిని కేసీఆర్ ఘనంగా సత్కరించారు.

## కోకాపేట నియోపొలిస్ భూములతో హెచ్ఎండీఏకు కాసుల వర్షం

-మొదటిపేజీ తరువాయి

గోల్డెన్ మైల్ స్థలాన్ని సీఓఈయూఎస్ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎకరాకు రూ.77.75 కోట్ల చొప్పున సొంతం చేసుకుంది. నాలుగు విడతలుగా నిర్వహించిన ఈ వేలం పాటలో హెచ్ఎండీఏ గత సంవత్సరం కంటే 87 శాతం అధికంగా ఆదాయం ఆర్జించింది.

## రికార్డ్ బ్రేక్..

-మొదటిపేజీ తరువాయి

ఇక, తెలంగాణ వ్యాప్తంగా మద్యం సేల్స్ రికార్డును బ్రేక్ చేశాయి. నాలుగు రోజుల్లోనే దాదాపు 600 కోట్ల రూపాయల మద్యం సేల్స్ జరిగాయి. డిసెంబర్ 1వ తేదీనుంచి 4వ తేదీ రాత్రి వరకు 578.86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి.

రెండేళ్లలో 71వేల కోట్ల అమ్మకాలు..

2023-25 పాత మద్యం పాలసీ గడువు ఆదివారంతో ముగిసింది. ఈ రెండేళ్లలో మద్యం అమ్మకాలు ఊహించని విధంగా పెరిగాయి. గత రెండేళ్లలో 724 లక్షల కేసుల లిక్కర్, 960 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. పాతపాలసీ ప్రారంభమైన 2023 డిసెంబరులో ఏకంగా రూ.4,297 కోట్ల వ్యాపారం జరిగింది. అనంతరం 2024 జనవరి నుంచి డిసెంబరు వరకు రూ.37,485 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ

## సంపాదకీయం

# కార్మిక చట్టాల ప్రక్షాళన నిజమెంత?

కొత్తగా ప్రారంభించిన టాల్కం పౌడర్ కంపెనీ యాడ్‌లాగా 29 కార్మిక చట్టాలు ముసలివైపోయాయి. కాబట్టి వాటి స్థానంలో ఈ నాలుగు కొత్త 'కోడ్'లను ముస్తాబు చేసినట్లు సర్కార్ వారి ప్రవచనాలను ప్రతిధ్వనిస్తున్నారు. దాని పొట్ట విప్పి చూస్తే లోపల ఎన్ని పురుగులున్నాయో, వారి వాదన ఎంత బోలైనదో తెలుస్తుంది. ప్రధాన విషయమేమిటంటే, "పాశ్చాత్య ఆలోచనలను" మోడీ సర్కార్ ప్రక్షాళన చేసిందని అధికారగణం చెప్పేది కేవలం 'మనువు' కోసమే! లేబర్ కోడ్‌లు అమలైన తర్వాతుండే మన పరిస్థితే నేడు పశ్చిమ దేశాల్లో, వాటికి పశ్చిమానున్న అమెరికాలో ఉండేది. ప్రజాస్వామ్య దేశాలని వాటికున్న "టాగ్‌లైన్" వల్లా, విస్తారంగా కార్మికులు పాల్గొనేలా చేయగలగడం వల్ల కొన్ని హక్కులు సాధించుకోగలుతున్నారు. నిలబెట్టుకోగలుగు తున్నారు. ప్రభుత్వ అధికార్లు ప్రభుత్వం చెప్పినట్లే వినాల్సి రావచ్చు. అంత మాత్రం చేత సాష్టాంగ పడాల్సిన పనిలేదు. ఇటువంటి ఒక 'వకాల్తాదారు' గురించి రెండు మాటలు. పాలకులతోపాటు ఇటువంటి ఛోటా, బడా అధికారులంతా కలిసి ఎంతోమంది కార్మికులకు కుతర్కం బోధిస్తున్నారు. మను ధర్మమనేది మనందరి ధర్మంగా అర్థం చేయించాలని చూస్తున్నారు. 1980 దశకం చివరిలో ఇద్దరు, ముగ్గురు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) ఐఏఎస్ అధికారులైన లేబర్ కమిషనర్లు తమది కార్మికశాఖే గాని యజమానులశాఖ కాదని బల్లగుద్ది చెప్పి మరీ కార్మికుల పక్షాన నిలబడ్డ తీరు ఈ రచయిత సొంత అనుభవం. ఉదారవాద విధానాల రాకతో ఈ స్థితి లేకుండా పోయింది. మోడీ సర్కార్ 'పాశ్చాత్య ఆలోచనల'ను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ లేబర్ కోడ్‌లు తెచ్చిందట! కార్మికోద్యమాల గురించి అలాంటి నిరక్షరాశ్యులైన అధికారులకు తెలుస్తుందని అనుకోలేం! చరిత్ర గురించిగాని, కనీసం భూగోళం గురించిగాని వీరికి తెలియకపోవడం మన ప్రారబ్ధం! పారిశ్రామిక విప్లవం తరువాత క్రమంగా ఆధునిక పరిశ్రమలు వెలిసింది ఐరోపాలోనే. అంటే మనకి పశ్చిమానే! తమ ఉపాధిని దెబ్బతీసే (కార్డింగ్) యంత్రాల విధ్వంచేసిన 'లుడ్డైట్' ఉద్యమం దాదాపు అర్ధశతాబ్దం పాటు కుదిపేసింది ఇంగ్లండ్‌ని! తమ సీఆర్‌పీసీని సవరించి మరీ యంత్ర విధ్వంసాన్ని కూడా ఉరిశిక్ష కేటగిరీలో చేర్చింది. డజన్ల మంది ఆ ఉపాధి పోయిన కార్మికులను ఉరేసింది. కార్మికులు సుదీర్ఘ మిలిటెంటు పోరాటాలు జరిపి రక్తమోడ్చారు. చట్టాలు సాధించారు. ఆ పశ్చిమాదినే! ఆ తర్వాత తమ ప్రధాన శత్రువులు యంత్రాలు కాదు, యంత్ర యజమానులని కార్మిక వర్గం గుర్తించింది ఆ పశ్చిమాదినే! 8 గంటల పని దినం కావాలని పోరాడితే అనేక మంది బలైంది మనకి పశ్చిమానున్న అమెరికాలోనే! ఆస్తితో సంబంధం లేకుండా సార్వత్రిక ఓటు హక్కు కావాలని దాదాపు 30 ఏండ్లు పోరాడి అమల్లోకి తెచ్చుకుంది ఇంగ్లండులోని 'ఛార్టిస్టు' ఉద్యమం. అందుకే లాలాలజపతి రాయైనా, బాలగంగాధర తిలక్ అయినా ఆ పోరాట స్ఫూర్తితోనే మన దేశంలో కార్మిక హక్కుల కోసం పోరాడారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మన దేశంలో పారిశ్రామికీకరణ వేగంగా విస్తరించింది. ఏ శిక్షణాలేని వారిని నేరుగా పొలాల్నుండి తెచ్చి ఫ్యాక్టరీల్లో రిక్రూట్ చేసుకున్నారు. ప్రమాదాల్లో అంగ వైకల్యామో, మరణాలో సంభవించేవి. పరిహారం కోసం పెద్దఎత్తున పోరాటాలు జరిగాయి. పర్యవసానంగా వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం (1923) వచ్చింది. దీనికి స్ఫూర్తి ఇదే పేరుతో ఇంగ్లండులో ఉన్న 1897 నాటి చట్టం, జర్మనీలోని సాంఘిక బీమా చట్టాలు. అందుకే భారత కార్మిక వర్గం పడమటికి చూసింది. చూసి నేర్చుకుంది. నేర్చుకుని పోరాడింది. బుడిబుడి నడకల భారత కార్మికోద్యమం సాధించిన మొదటి కార్మిక చట్టం అది. ఒక్క పడమటి కేంటి, కార్మికవర్గ పోరాటాలు విజయం సాధించిన దిక్కుకెల్లా భారతదేశ కార్మికవర్గం చూసింది. కార్మికవర్గమే అధికారంలోకి వచ్చిన సోవియట్ వైపు రవీంద్రనాథ్ టాగూర్ నుండి నెహ్రూ వరకూ ఆ కార్మికవర్గ రాజ్యం వైపే ఆశతో చూశారు. 1920 ఏఐటియుసి ఆవిర్భావ సభలో లాలాలజపతిరాయి ప్రారంభోపన్యాస పాఠం చదివిన వారికి ఆయన మీదా అప్పుడే పుట్టిన సోవియట్ కార్మికవర్గ రాజ్య ప్రభావముందని తెలుసుకోగలరు. ఆయన నిర్దిష్టంగా సోవియట్ పేరు ఎత్తకపోయినా, 'ప్రాచీన భారత వర్ష' లాంటి మాటలు వాడినా మనుధర్మం గురించో, శుక్రనీతి గురించో మాట్లాడలేదు. స్పష్టమైన వర్గభాషే లాలాజీ వాడారు. భారతీయ పెట్టుబడి కార్మికుల ప్రయోజనాలు పట్టించుకోకుండా, వారి పేదరికం పట్టించుకోకుండా, వారి పిల్లల చదువుగురించి పట్టించుకోకుండా ఉంటే ప్రజల మద్దతు దొరకదు. 'దేశభక్తి' గురించి చేసే ఉపన్యాసాలన్నీ నిరుపయోగ మవుతాయి అన్నారు లజపతిరాయి. అందుకని, మైడియర్ కార్మికశాఖాధికారీ! మీరు 'ప్రక్షాళన' చేయాలనుకుంటున్నది ఏ పాశ్చాత్య ఆలోచనలను? మీకు అర్థం కావాల్సింది మరో ముఖ్యమైన పాయింటుంది. మోడీ అండ్ కో కూడా తమ స్ఫూర్తి కోసం, పశ్చిమ దిక్కుకే చూస్తున్నారు. అయితే ఆ చూపు 'ఫ్యూరర్' జర్మనీ వద్దా, బెనిటిలో ముస్సోలినీ వద్దే ఆగిపోయాయి. మోడీకి వారిద్దరూ ఆదర్శమూర్తులు. ముస్సోలినీ ఖాకీ నిక్కర్లు, హిట్లర్ గ్యాస్ ఛాంబర్లు అనుసరణీయ నమూనాలు. అటువంటి 'పాశ్చాత్య ఆలోచనలను' భారత కార్మికవర్గం ప్రతిఘటిస్తుంది. కార్మికశాఖ అధికారులు కొందరు తమ మెదళ్లను కోల్డ్ స్టోరేజీలో పెట్టి ప్రభుత్వ 'కమాండ్లను' మాత్రం 'రిసీవ్' చేసుకునే రోబోల్లాగా ప్రవర్తిస్తున్నారు. 'ఏఐ' కాలంలో ఉన్నాం కదా! కనీస వేతనాలను నిర్ధారించారట! అవి గౌరవప్రదమైన జీవనానికి దారితీస్తాయట! సకాలంలో వేతనాలు, బోనసులు చెల్లిస్తారట. ఆశ్చర్యకరమైన విషయమేమంటే వాళ్లే తుమ్మి, వాళ్లే శతాయిస్సు అనుకోవడం చూస్తే దేంతో నవ్వాలో తెలీడం లేదు. కేంద్రం నిర్ణయించిన జాతీయ స్థాయి కనీస వేతనం కన్నా తక్కువ ఏ రాష్ట్రంలో ఇవ్వకూడదట! నేషనల్ ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్ రోజుకి రూ.178. అంటే నెలకు రూ.5,340. ఒక కార్మికుడి కుటుంబంలో నలుగురు సభ్యులుంటే రోడ్డు పక్కన బండి మీద రెండు పూటలా ఒక్క ప్లేటు ఇడ్లీ తిన్నా నెలకు రూ.8,400 అవుతుంది. ఇడ్లీలు మాత్రమే తినే కార్మికులు ఏమి చాకిరీ చేయగలరు? వారి పిల్లలు ఏమి చదువులు చదువగలరు. ఏ రాష్ట్రమూ ఆ రూ.178 కంటే తక్కువియ్యకూడదంటే రూ.180 ఇచ్చినా అంతకంటే ఎక్కువే కదా?! వాస్తవానికి 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (1957)లో నిర్ణయించిన వేతనానికి ఒక పునాది ఉంది. ఆ తర్వాత రాప్టకాస్ బ్రెట్ట్ కేసులో 'సుప్రీం' తీర్పునకు ఒక అర్థముంది. ఇపుడీ రూ.178కి పునాదేమిటో ఆ 'బ్రహ్మ దేవుడికే' తెలియాలి. ఇదంతా గౌరవప్రదమైన జీవితానికి ఎలా దారితీస్తుందో ఆ కార్మిక శాఖ అధికారికే తెలియాలి. ఓవర్‌టైమ్ వేతనం రెట్టింపు కట్టివ్వాలని ఇపుడేదో ఈ కోడ్‌లలో ఉన్నట్టు చెప్పడం మరీ ఆశర్యం. ఇప్పటికే ఉన్న ఈ రూల్‌ను ఎన్ని యాజమాన్యాలు అతిక్రమించడం లేదు? వారికేమి శిక్షలు విధించారో అటు కేంద్ర సర్కారు వద్దగాని, ఇటు భజన చేసే కేంద్ర, రాష్ట్ర కార్మికశాఖాధిపతుల వద్దగానీ వివరాలు ఉన్నాయా?ఈ కోడ్‌లలో కీలకమైన అంశం, ఇంతకాలం ఏ ప్రభుత్వం అమలు చేయలేకపోయిన అంశం కార్మికుల 'హైర్ అండ్ ఫైర్' అమలు చేయడం, దేశ కార్పొరేట్లు మూకుమ్మడిగా 'మోడీ నామ' సంకీర్తన చేస్తున్నదీ, కార్మిక సంఘాలు ఈ ప్రభుత్వంపై కత్తులు దూస్తున్నదీ ఇందుకే. దీనికి అవసరమైన అన్ని క్లాజులు ఈ కోడ్‌లలో ఉన్నాయి. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ, ఫిక్స్‌డ్ టర్మ్ ఉపాధి, అప్రెంటీస్‌ల వంటి దినదినగండం కార్మికులు పెరిగిపోయిన తర్వాత వారి ఉపాధి చీదితే ఊడిపోయే ముక్కులే! యూనియన్లున్నా నిరుపయోగంగా మిగుల్తున్నాయి. అంటే వేతనాలపై దాడి, ఉపాధిపై దాడి, సంఘం పెట్టుకునే హక్కులపై దాడి. వెరసి కార్మికుల జీవితాన్ని అధోగతి పాలుచేయడమే ఈ కోడ్‌ల యొక్క లక్ష్యం. తెలియక భజన చేసేవారు కొందరైతే, తెలిసి మోసపూరితమాటలు చెప్పే వారి కోవలో కొందరు కార్మిక శాఖ అధికారులు చేరారు. సోషల్ మీడియాలో భజన చేసే బృందాలు సమృద్ధిగానే ఉన్నాయి. దాదాపు వీళ్లంతా మచ్చికైన పెంపుడు చిలకలే! అలాంటి ఒక గండు చిలకకి విషయం ఏమీ తెలీక పోయినా ఊకదంపుడు వాదనలు ఎన్నో చేసింది. ఆ పాచి వాదనల జోలికి పోకుండా గిగ్ వర్కర్ల గురించి కొత్తగా రాసిన అంశాన్ని పరిశీలిస్తే మొట్టమొదటిసారి గిగ్ వర్కర్లను 'చట్టపరిధి'లోకి తెచ్చారట! ఏ చట్ట పరిధిలోకి తెచ్చారో చెప్పగలిగి ఉంటే బాగుండేది.

# రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?




డాలర్ పడిపోతున్న తరుణంలో ఆ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా? డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతున్నాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోందని అనుకున్నా ఒక అర్థం ఉంది.కానీ డాలర్ పతనం అవుతున్నా, మన రూపాయి విలువ పెరగక పోవడాన్ని ఏ విధంగా చూడాలి? అన్నదే చర్చగా ఉంది. అసలు ఈ విలువ పతనానికి కారణాలు విశ్లేషించడానికి ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు. యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో.. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకును రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. పాలకుల వద్ద దీనికి పరిష్కారం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థైర్యాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ-ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. మొన్న రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్‌తో పోలిస్తే 90 రూపాయలు క్షీణించి ఆల్ టైం రికార్డ్‌గా నమోదైంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. అయినా మన పాలకులు రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు? విదేశీ మదుపుదారులు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుం టున్నారు. వాటిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. ట్రంప్ బెదిరింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా పలు దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవు తున్నాయి. మనపైనా అదే ప్రభావం చూపిస్తోంది. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాలే.. గతంలో రూపాయి పతనం అయిన ప్రతీసారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్స్ఛేంజ్‌ని మార్కెట్‌లో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్‌బీఐ మార్కెట్‌లో ఫారిన్ ఎక్స్ఛేంజ్‌గా విడుదల చేసే మొత్తం 11 బిలియన్ డాలర్లకు పడి పోయింది. ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 684 బిలియన్ డాలర్ల ఫారిన్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. అయినా ఆర్‌బీఐ ఇప్పుడు జోక్యం చేసుకోవడం లేదు. ఈ రూపాయి విలువ పతనంలో ఆర్‌బీఐ చర్యలు తీసుకోలేక చేతులు ఎత్తేసింది. ఈ ఏడాది అక్టోబర్ 27తో పోలిస్తే ఇండియన్ రూపీ 3.5 శాతం పడిపోయింది. రూపాయి పతనం చెందుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం రివర్స్‌లో ఆలోచిస్తుంది. నిర్మలా సీతా రామన్ రూపాయి బలహీనపడడం కాదు, డాలరే బలహీన పడుతుందని ప్రకటించారు. పైగా మన దేశ ఎకానమీ ఫండమెంటల్స్ బలంగా బాగానే ఉన్నాయి. గ్లోబల్ పరిస్థితుల వలన రూపాయి పడిపోతున్నదని వాదిస్తున్నారు. అదే నిజమైతే గ్లోబల్ గానే డాలర్ పరిస్థితి బాగా లేదు. డాలర్ కూడా పతనం చెందుతుంది. మరి ఇలాంటి సందర్భంలో మన రూపాయి విలువ ఎందుకు పడిపోతుందో చెప్పకుండా దాట వేస్తున్నారు. డాలర్‌తో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీ పెరుగుతుంటే, డాలర్ తగ్గుతుంటే ఇండియా రూపాయి మాత్రం ఎందుకు తగ్గుతోంది? దీనిని ప్రభుత్వం ఎందుకు ప్రస్తావించడం లేదు. ఎగుమతులు చేస్తే డాలర్లు వస్తాయి. దిగుమతుల వల్ల డాలర్లు రావు, డాలర్స్ సంపాదిస్తున్న దానికి ఖర్చు పెడుతున్న దానికి ఇన్ బ్యాలెన్స్ వల్లన డిమాండ్ సప్లై మిస్ మ్యాచ్ అయ్యి రూపాయి పతనం చెందుతుంది. ఈ అసమతుల్యత వల్ల కూడా రూపాయి పతనం అవుతోంది. డాలర్ విలువ పెరుగుతున్న ప్రతిసారీ, భారత్ చెల్లించాల్సిన ఇంధన బిల్లులు అమాంతం పెరుగుతాయి. దాని ప్రభావం పెట్రోల్, డీజిల్ ధరల రూపంలో ప్రజల జేబులకు నేరుగా తాకుతుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత ముదురుతుంది. కూరగాయల నుంచి నిర్మాణ సామగ్రి వరకు అన్ని రంగాల ధరలు పైకెక్కుతాయి. రూపాయి పతనం ఒక సంఖ్య మార్పు కాదు. దేశ ప్రజల మీద అదనపు భారం పడుతుంది. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపా రాలపై ప్రభావం చూపిస్తోంది. సామాన్యులకు జేబు గుల్ల అవుతుంది. దిగుమతుల మీద ఆధారపడిన వస్తువుల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. దానివల్ల వాటి రేట్లు పెంచాల్సి వస్తుంది. రూపాయి పతనం వలన ద్రవ్యోల్బణం, దాంతో ధరల పెరుగుదలకు దారితీస్తుంది కొనుగోలు శక్తి తగ్గుతుంది. బలహీనమైన రూపాయి కారణంగా దిగు మతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోడీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి. ఈ విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయం వైపు మళ్లడమే అన్ని సమస్యలకు పరిష్కారం.

# ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగబద్దం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించుకున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్రప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు,



165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగు తున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకుపునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలామంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయవాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ప్రజల్ని చైతన్యపరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

# కులవ్యవస్థను ధిక్కరించిన ధీశాలి

స్వతంత్ర భారత చరిత్రలో డా: బి. ఆర్. అంబేద్కర్ అధ్యాయం సువర్ణాక్షరాలతో లిఖించబడి సుస్థిర స్థానాన్ని ఆక్రమించింది. ఆయన జననం, నిర్యాణం మరువలేనివి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 రోజు జన్మిస్తే, 06 డిసెంబర్ 1956 రోజు తుది శ్వాస విడిచారు. 1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. బలహీన వర్గాలకు చెందిన అంబేద్కర్ తన జీవితకాలంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచారు. 14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్‌ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 05 డిసెంబర్ 1956 రోజు నిర్యాణం చెంది భారతీయుల్ని కన్నీటి ధారలకు కారణం అయ్యారు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేథో సంపత్తి అపారం. భీమ్ వర్ధంతి గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబా సాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మోధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు కూడా పునాదులు వేయగలిగారు. అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం.

# నేత్రదాత సంస్మరణ సభ



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల్ ఆదర్శనగర్ లో నివసించే కలవేని లక్ష్మి(77) మరణించగా నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి అమ్మ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు కొడుకు కరుణాకర్, కూతురు నవ్య, అల్లుడు ఓదేలును అభినందించారు సదాశయ ఫౌండేషన్ పట్టణ అధ్యక్షులు అనంత రాములు ఆధ్వర్యంలో సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారు నూక రమేష్, రాజమహేందర్ రెడ్డి, కొండ సమ్మయ్య పాల్గొని, కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని, అందించారు, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ తరపున రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కుటుంబ సభ్యులను సదాశివ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి శుక్రవారం ఉదయం మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో సానా ఉద్యోగస్తులు బంధువులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు ఎల్ వి ప్రసాద్ అభినందన పత్రం అందించారు విషాదంలో కలవేణి లక్ష్మి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి గౌరవ అధ్యక్షులు- కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కమాన్పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కమాన్పూర్ మండల అధ్యక్షులు నరసింహ చారి, అభినందించారు.

# మెగా జాబ్ మేళాకు భారి స్పందన

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్.**

**81మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు.**

**మెగా జాబ్ మేళాలో పాల్గొన్న 16 ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, డిసెంబర్-05:-** టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శుక్రవారం పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా భారీ స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.

**ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ....**

నిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేకత ఏర్పాటు చేసారని, ముందస్తుగానే ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు జాబ్ మేళా నిర్వహణపై సమాచారం అందించడంతో మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెగా జాబ్ మేళా కు హాజరై అయ్యారని తెలిపారు. వివిధ కంపెనీలు , నిరుద్యోగ యువతీ, యువకుల నైపుణ్యాలు విద్యా అర్హతలను పరిశీలించి 81మందికి సెలెక్ట్ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి అధికారి సూచించారు. వివిధ కంపెనీల నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగాలి





**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**రిటర్నింగ్ అధికారులతో సమావేశం**

**నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా, డిసెంబర్-05:** జిల్లాలో నిర్వహించ తలపెట్టిన పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డిసెంబర్ 6న పిఓ, ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఆలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రామ్ రెడ్డి ఆగయ్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో ఆకస్మిక వాహన తనిఖీలు

**అగ్ని ధార న్యూస్ (రామగుండం):** బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాల పరిరక్షణకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కఠిన చర్యలు చేపట్టింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా ముందస్తు చర్యలలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్, రమేష్‌నగర్, తిలక్‌నగర్ 5 ఇంక్లైన్, అడ్డంగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్టాండ్‌తో పాటు ప్రధాన జంక్షన్‌లలో కఠిన నిఘా కొనసాగింది. ప్రతి వాహనాన్ని పూర్తిగా పరిశీలిస్తూ, ప్రయాణికుల వివరాలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను ప్రత్యేకంగా సోదాలు చేసి రికార్డు నమోదు చేశారు. ముఖ్యంగా మసీదులు, సున్నిత ప్రాంతాలు, కాలనీల వద్ద అదనపు నిఘా ఏర్పాటు చేసినట్టు సమాచారం. "ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడమే మా లక్ష్యం. శాంతి భద్రత పరిరక్షణ కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నాం" అని ఇన్స్పెక్టర్లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ తెలిపారు. తనిఖీలలో ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల బహిష్కరణ

**రిజర్వాయర్ ముంపుకు గురవుతున్న ఎర్రవెల్లి,ఎర్రవెల్లి తండా గ్రామస్తుల ఆందోళన**

**ఎనిమిది రోజుల నుండి రిలే నిరహార దీక్షలో గ్రామస్తులు**

**గ్రామ సమస్యను పరిష్కరించే వరకు ఎన్నికలకు వెళ్లబోమని గ్రామస్తుల ఒప్పందం**

**రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించి ఎర్రవెల్లి గ్రామాన్ని కాపాడాలని ఆందోళన**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండలం ఎర్రవెల్లి గ్రామస్తులు సర్పంచ్ ఎన్నికలను బహిష్కరించారు ఎర్రబెల్లి గ్రామం రిజర్వాయర్లో ముంపుకు గురవుతుంది గత కొన్ని సంవత్సరాల నుండి భూ పరిహారం అందిన, రైతులు కోల్పోతున్న భూమి విస్తరణం విస్తీర్ణం మొత్తం 593 ఎకరాల 27 గుంటలు కాగా ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఒక ఎకరాకు ఐదు లక్షల 50 వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారని ఇవ్వడం జరిగింది. ఎకరాకు 5 లక్షల ఇవ్వడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తూ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గిస్తే మా గ్రామం ముంపుకు గురి కాకుండా ఉంటుందని పలు ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే,ఎంపీలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఎర్రవెల్లి గ్రామపంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి

**శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ పరంగా కావలసిన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.. శుక్రవారం ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రల దగ్గర ప్రహరీ గోడ, కరెంట్, వాటర్ మొదలగునవి ముందస్తు అవసరాలు అక్కడ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మొదటి విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు. మొదటి విడతకు సంబంధించిన 122 గ్రామాలు ,1172 వార్డ్ లలోఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించి మొత్తం 1172 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎన్ ఎస్ఎస్ 163 ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ వెంట మెట్ పల్లి, కోరుట్ల సి.ఐ లు అనిల్ కుమార్ ,సురేష్ ,ఎస్.ఐ లు అనిల్ కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## మూడవ విడత గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**జగిత్యాల :** మూడవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు, చిలువకోడూర్ ఇబ్రహీంనగర్ గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి,బద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు ఎస్పీ వెంట ఎస్.ఐ లు కృష్ణ సాగర్ రెడ్డి ,సిబ్బంది ఉన్నారు.

## సేవ చేయని జీవితం నిరర్ధకం

**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

సమాజానికి సేవ చేయని జీవితం నిర్ధరకమని, మనం పోయిన తర్వాత కూడా మన గురించి తలుచుకోవాలంటే సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం. 1లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 17వ వార్షిక బ్లడ్ డొనేషన్ క్యాంపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని తాను నమ్ముతానని అన్నారు. యువత కనీసం ఆరు నెలలకోసారి రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకుల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు దేశ వ్యాప్తంగా ప్రతియేటా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 5 లక్షల 80 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం గొప్ప విషయమని అన్నారు. స్వాతంత్ర్యం రాకముందు ప్రపంచ దేశాల్లో భారతదేశం జీడీపీ నాల్గో వంతు ఉండేదని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను మరింత శక్తివంతం చేసి దేశం ముందుకు సాగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, ఆర్‌బీఐ సీజీఎం సంగాల సుబ్బయ్య, నేషనల్ పోలీస్ అకాడమీ జేడీ శ్రీనివాసవర్మ, రిటైర్డ్ ఐపీఎస్ శ్రీనివాస్‌రావు, హెచ్‌ఎఫ్‌సీ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్లు కె. శ్రీనివాసరాజు, సాయి ప్రకాశ్, బుర్రా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు సందర్భంగా సీపీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**కరీంనగర్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది. శుక్రవారం నాడు కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్ లోని ఉన్నతాధికారులు, క్లస్టర్ ఇంచార్జిలు, రూట్ ఇంచార్జులు, గ్రామ పోలీసు అధికారులందరితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఎన్నికల బందోబస్తు ప్రణాళిక అమలుపై స్టేషన్ హౌస్ అధికారులకు ఎస్ హెచ్ఓఎస్, దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి చిన్న హ్యాండ్‌బుక్‌లెట్‌ను తయారు చేసి అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ బుక్‌లెట్‌లో ఎన్నికల నియమావళి మరియు భద్రతా ప్రణాళికకు సంబంధించిన వివరాలు క్షుణ్ణంగా పొందుపరిచినట్లు సీపీ వెల్లడించారు. రూట్లు, క్లస్టర్ల విభజన మరియు సిబ్బంది మోహరింపు?కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ రూరల్, హుజురాబాద్ డివిజన్లలోని 15 పోలీసు స్టేషన్ల పరిధిని పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా విభజించారు:?రూట్ల సంఖ్య: 104?క్లస్టర్ల సంఖ్య: 57?క్లస్టర్ ఇంచార్జిలు: 83 మంది అధికారులు?గ్రామ పోలీసు అధికారులు విపీఓఎస్: క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలు కవర్ అయ్యేలా మొత్తం 309 మందిని నియమించారు. బందోబస్తు పర్యవేక్షణ:ఎన్నికల ప్రారంభం అయ్యేవరకు క్షేత్రస్థాయిలో ?మొత్తం 508 మంది పోలీసు అధికారులు నిరంతరంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు.

# జిల్లా కోర్టు పట్టణంలోనే కొనసాగించాలి

**అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణ పరిధిలోనే జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టలేదని, ఆయనను తొలగించలేదని, తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేశామని వివరణ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా సభ్యులకు సరైన సమాచారంలేకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి లకిడి భాస్కర్ ను అధ్యక్ష్య పదవి నుండి తప్పించడం జరిగిందని తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మాణంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, మొదటి నుండి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అసోసియేషన్ తో సంబందంలేని వ్యక్తులతో సంతకాలు చేయించి తీర్మాణాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులకు మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ సమర్పించారని పేర్కొన్నారు. అసత్య ప్రచారలు చేస్తే శాశ్వత బహిష్కారానికి గురికావల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఎక్కడైనా కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని రాఘవాపూర్ లో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శరత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, సతీష్ యాదవ్, శ్రీకాంత్ ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బోండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ ఎన్నికల హై అలర్ట్

నేన్నాల్ మైలారం గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**అగ్ని ధార న్యూస్, (రామగుండం):** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ముందస్తు చర్యలను వేగవంతం చేసింది. నేన్నాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో నేన్నాల్, మైలారం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ స్వయంగా పాల్గొని, సిబ్బందితో కలిసి గ్రామాల ప్రధాన రహదారులు, వాడల గుండా నడుచుకుంటూ ప్రజల్లో నమ్మకం కల్పించారు. "పోలీస్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటుంది. ఎన్నికలలో శాంతి భద్రత కాపాడడం మా ప్రధాన బాధ్యత" అని ఏసీపీ తెలిపారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీలు, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి, అశాంతి సృష్టించే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా ఓటు వేయడానికి పటిష్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీపీ చెప్పారు. గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణ కోసం ఫ్లాగ్ మార్చ్‌తో పాటు అదనపు పెట్రోలింగ్ కూడా కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఫ్లాగ్ మార్చ్‌లో ఏసీపీ రవికుమార్, సీఐ హనుక్, తాళ్లగురిజాల ఎస్ఐ, నేన్నాల్ ఎస్ఐ, పోలీస్ బృందానికి చెందిన 35 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## రంగాపూర్ సర్పంచ్ బరిలో బాలసాని శారద...




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** జనరల్ కు కేటాయించి బడిన పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామ సర్పంచ్ స్థానానికి చివరి రోజు బాలసాని శారద నామినేషన్ వేశారు. జిల్లా లోనే రంగాపూర్ గ్రామ సర్పంచ్ స్థానం కు ఒక ప్రత్యేకత ఉంది. అయితే అలాంటి స్థానంకు ఒక సాధారణ మహిళా పోటీ పడడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా బాలసాని శారద మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ నేపథ్యం వున్న నాకు ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో రంగాపూర్ గ్రామన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు.

# ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించాలని ఖని లో భారీ ర్యాలీ

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం)** ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ట్రాక్టర్ అసోసియేషన్ గోదావరిఖనిలో భారీ ర్యాలీ నిర్వహించింది. శుక్రవారం స్థానిక ఆర్.సి.ఓ క్లబ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి గాంధీనగర్ డి జంక్షన్ మీదుగా ఎఫ్సిఐ క్రాస్ రోడ్ ఎన్ టి పి సి,బి పవర్ హౌస్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల అసత్య ఆరోపణలతో ఉచిత పాలసీ తీసివేశారనిఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత పాలసీ తీసివేయడం వల్ల తమ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక పాలసీ రద్దుతో ఆర్థికంగా నష్టపోతున్నామని, పాలసీ పునరుద్ధరణ చేయకపోతే జీవనం కష్టమైపోతుందని వాపోయారు. ఉచిత ఇసుక పాలసీ పునరుద్ధరించే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో గోదావరిఖని టాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమ్మెత్తల దేవేందర్ రెడ్డి,ధరణి వేణుగోపాల్,మేకల పోషం,ఆరేపల్లి హరీష్, గొడుగు శ్రీనివాస్,మంతెన శివకుమార్,చందుపట్ల సుధాకర్ రెడ్డి,పోతరాజు అంజయ్య,రామగుండం అధ్యక్షులు ధారంగుల కుమార్, సబ్బు శంకర్,కుందనపల్లి అధ్యక్షులు సంపత్ చౌదరి మేకల రవి,శీను పాల్గొన్నారు.




## గ్రామంలో పోటా పోటీ ప్రచారం



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులు పోటా పోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు, గుర్తులు వచ్చిన తర్వాత అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రచారంలో భాగంగా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారతమ్మ గ్రామంలో ప్రధాన వీధుల గుండా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా భారతమ్మ మాట్లాడుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు, కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలతో ప్రచారాన్ని నిర్వహించారు.

# మహిళా బాలికల భద్రతపై షీ టీమ్ అవగాహన


"ధైర్యంగా ఫిర్యాదు చేయండి మీకు షీ టీమ్ అండగా ఉంటుంది"




**అగ్ని ధార న్యూస్ (మంచిర్యాల):** మహిళలు, బాలికల రక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంలోని రెవెలేషన్ పాఠశాలలో ఈరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో బాలికల భద్రత, వేధింపుల నివారణ, సోషల్ మీడియాలో జాగ్రత్తలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. "ధైర్యంగా ఫిర్యాదు చేయండి షీ టీమ్ మీకు అండగా ఉంటుంది" అని ఎస్ఐ ఉషారాణి విద్యార్థులకు భరోసా ఇచ్చారు. వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ హరాస్మెంట్ ఘటనలు జరిగినపుడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చేలా విద్యార్థులను ప్రోత్సహించారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112, మహిళల కోసం 181 హెల్ప్‌లైన్, అలాగే రామగుండం కమీషనరేట్ షీ టీమ్ నంబర్ 6303823 700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385 లను గుర్తుంచుకోవాలని సూచించారు. తెలియని వ్యక్తుల సోషల్ మీడియా ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించరాదు, వ్యక్తిగత వివరాలు పంచుకోరాదని స్పష్టం చేశారు. "బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ఏ సమస్యైనా నిర్భయంగా తెలియజేయండి" అని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్చార్జి ఎస్ఐ ఉషారాణి, కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత, శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, కరస్పాండెంట్ విష్ణువర్ధన్, స్కూల్ టీచర్లు, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేస్తా

సర్పంచ్ అభ్యర్థి అన్వర్ పాషా



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మేనిఫెస్టో హామీలు ప్రజలను మెప్పు పొందేందుకు విశ్వ ప్రయత్నాలకు చేస్తున్నారు. లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు సర్పంచ్ అభ్యర్థి అన్వర్ పాషా తన సొంత వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో నిరుపేదలకు ప్లాట్లు చేసి ఉచితంగా ఇస్తానని హామీ ఇస్తున్నారు. ఇవే కాకుండా గ్రామంలోని పలు గ్రామ దేవతలను ప్రతిష్ట చేస్తానని,గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి ప్రవహరీ గోడ నిర్మిస్తానని, గ్రామ బొడ్రాయి పండుగను తన సొంత డబ్బులతో నిర్వహిస్తానని మసీదులకు, చర్చిలకు తన సొంత డబ్బులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీలు ఇవ్వడంతో వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో రాజకీయ వాతావరణం ఏర్పడింది.

## దుష్ప్రచారాలు చేయవద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్.**



**అగ్నిధారన్యూస్ మంథని, డిసెంబర్-05:-** సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్నట్లు పంచాయతీ ఎన్నికలకు సంబంధించి హైకోర్టు నుంచి ఎటువంటి ఆదేశాలు తనకు అందలేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల విషయం లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు దుష్ప్రచారాలు సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తున్నారని దీనిని నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. పెద్దంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి చింతపట్ల సుహాసిని దాఖలు చేసిన నామినేషన్ ను తిరస్కరించిన, కలెక్టర్ ఎలక్షన్ అధికారులపైన తెలంగాణ హై కోర్టు ను ఆశ్రయించగా వాదనలు విన్న హై కోర్టు నామినేషన్ ను అనుమతించమని తనను ఆదేశించిందని తప్పుడు వార్తలు వస్తున్నాయని హైకోర్టు నుంచి ఇప్పటివరకు తనకు ఎటువంటి ఆదేశాలు అందలేదని కలెక్టర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో నేడు పర్యటించడం జరిగిందని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎటువంటి కోర్టు ప్రొసీడింగ్స్ కు హాజరు కాలేదని, జిల్లా కలెక్టర్ పంచాయతీ ఎన్నికల విషయంలో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేసే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎవరు తప్పుడు వార్తలు వ్యాప్తి చేయవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హోదాలో లేకున్న గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం




**సర్పంచ్ గా గెలిపించాలని అభ్యసించినకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని వివిధ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ప్రచారం నిర్వహించి ప్రజలను ఓటు అభ్యసించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏ హోదా లో లేకున్న గ్రామంలో దేవాలయాలు మరియు సిసి రోడ్లు పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ....

**డిసెంబర్ 6న మధ్యాహ్నం సంబంధీత మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగం.**

**పోస్టల్ బ్యాలెట్ పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, డిసెంబర్ 05:** పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత పోలింగ్ సిబ్బందికి కేటాయించిన మండలంలో శిక్షణ పూర్తి అయ్యాక డిసెంబర్ 6 న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ స్వస్థల మండలం (ఓటు హక్కు నమోదైన) ఎంపీడీవో కార్యాలయం కు హాజరై పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రతులు సిబ్బంది తీసుకొని రావాలని, మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఉన్నతాధికారులు అందించిన సూచనలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## బిజినెస్

### వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్బీఐ



లోన్లు తీసుకున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు చెప్పింది. ఈ మేరకు తాజాగా జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇవాళ అధికారికంగా ప్రకటించారు.దేశంలోని ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పరిణామంతో ప్రస్తుతం 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి తగ్గనుంది. ప్రస్తుతం 3.35 శాతంగా ఉన్న రివర్స్ రెపో రేటులో ఎలాంటి మార్పు లేదు. అదేవిధంగా క్యాష్ రిజర్వ్ రేషియో యథాతథంగా ఉండగా, ద్రవ్యోల్బణం అంచనా 4.2 శాతం వద్దే కొనసాగనుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉంది. కాగా, ఇప్పటికే వరుసగా రెండోసారి రెపో రేటు తగ్గడం విశేషం. ఈ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. జీడీపీ వృద్ధి అంచనా 2025-26లో 6.5 శాతం నుంచి 6.7 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఆర్థిక వృద్ధిని మరింత ఊపందుకోవడానికి, ప్రజలకు చౌకైన రుణాలు అందేలా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తాజా వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. సామాన్యుడికి ఇది గొప్ప ఊరట కలిగించే నిర్ణయంగా ఆర్థిక నిపుణులు అభివర్ణిస్తున్నారు.

### ఫుడ్ డెలివరీ సేవలను తాత్కాలికంగా నిలిపేసిన ఓలా




ప్రముఖ క్యాబ్ సేవల ప్లాట్‌ఫామ్ ఓలా కన్స్యూమర్ తన ఫుడ్ డెలివరీ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేసినట్టు తెలుస్తోంది. యాప్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత ఓలా ఫుడ్స్ సేవలు ఇకపై అందుబాటులో లేవని కనిపిస్తున్నట్టు మనీకంట్రోల్ తన కథనంలో పేర్కొంది. యాప్ పాత వెర్షన్‌లో సైతం ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ) ద్వారా పనిచేసే క్లౌడ్ కిచెన్ వ్యాపార ఆర్డర్లను కూడా తీసుకోవడంలేదు. అయితే, రైడ్-హెయిలింగ్ యాప్ ఓలా ఫుడ్స్‌ను పునఃప్రారంభిస్తుందా లేదా వ్యాపారాన్ని పూర్తిగా వదిలివేస్తుందా అనేది స్పష్టంగా తెలియదు. గడిచిన రెండేళ్ల కాలంలో ఓలా క్యాబ్ సేవలు, ఈ-స్కూటర్ల తయారీ మినహా వివిధ వ్యాపారాలను ప్రారంభించి, తర్వాత మూసేసింది. ముఖ్యంగా యూజ్‌డ్ కార్ల విభాగం ఓలా కార్స్, ఓలా డ్యాష్, క్విక్ కామర్స్ విభాగంలోనూ పలీట్ ప్రాజెక్టుల రూపంలో కొంతకాలం నిర్వహించింది. ఫుడ్ డెలివరీ విభాగంలో ఓలా చేసిన మొదటి ప్రయత్నం ఇది మాత్రమే కాదు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సంస్థ మొదట 2015లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. 2019లో, ఇది ఓలా ఫుడ్స్‌ను క్లౌడ్-కిచెన్‌గా ఇన్-హౌస్ బ్రాండ్‌లతో, ఓలా లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా డెలివరీలు చేసింది. ఆ తర్వాత 2023లోనూ కంపెనీ ప్రభుత్వ ఓఎన్‌డీసీలో చేరి తన క్యాబ్ సేవల యాప్ ద్వారానే ఫుడ్ డెలివరీ సేవలను అందించింది. 2024 డిసెంబర్ నాటికి 100 నగరాలకు ఫుడ్ డెలివరీ సేవలను విస్తరించింది. అయితే, పరిమిత ఆర్డర్‌ల కారణంగా ఓలా ఈ సేవలను నిలిపివేసింది.

# దేశ జీడీపీ వృద్ధి అంచనాను 7.4 శాతానికి పెంచిన ఫిచ్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాలను గణనీయంగా పెంచుతున్నట్టు ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ రేటింగ్స్ గురువారం ప్రకటనలో తెలిపింది.దేశంలో వినియోగం వ్యయం పుంజుకోవడం, జీఎస్టీ సంస్కరణల ద్వారా సెంటిమెంట్ మెరుగుపడటంతో 2025-26కి సంబంధించి దేశ జీడీపీ 6.9 శాతం నుంచి 7.4 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణం తగ్గడం వల్ల డిసెంబర్‌లో మరో పాలసీ రేటు కోతకు అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇప్పటికే 2025లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) 2025లో ఇప్పటివరకు 100 బేసిస్ పాయింట్ల కోత విధిస్తూ, రెపో రేటును 5.25 శాతానికి చేర్చింది. ఇప్పటికే జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 8.2 శాతంగా పెరిగింది. అంతకుముందు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం కంటే ఎక్కువ వృద్ధి నమోదవడం విశేషం. ఇక, ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికానికి వృద్ధి నెమ్మదించవచ్చు. అయినప్పటికీ పూర్తి ఆర్థిక సంవత్సరానికి తాము వృద్ధి అంచనాను 6.9 శాతం నుంచి 7.4 శాతానికి సవరిస్తున్నామని డిసెంబర్ నెలకు సంబంధించిన గ్లోబల్ ఎకనమిక్ ఔట్‌లుక్ నివేదికలో ఫిచ్ పేర్కొంది. ఈ ఏడాది భారత వృద్ధికి ప్రజల ఖర్చు ధోరణి ఎక్కువగా దోహదపడింది. దీనికి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు మరింత మద్దతిచ్చాయని ఫిచ్ వెల్లడించింది.




## రూపాయి పతనంతో ఫ్రిడ్జ్‌లు, ఏసీల ధరలను పెంచే యోచనలో కంపెనీలు

గత కొన్ని ట్రేడింగ్ సెషన్లలో భారత కరెన్సీ రూపాయి విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దీంతో అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి రూ.90 దాటింది. ఈ క్రమంలో క్షీణిస్తున్న రూపాయి విలువ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఎయిర్ కండిషనర్ల నుంచి టెలివిజన్ ప్యానెల్‌ల వరకు ఉత్పత్తుల ధరలను 10 శాతం వరకు పెంచాలని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థలు భావిస్తున్నాయి. రూపాయి విలువ తగ్గడంతో పాటు, కంపెనీలు మెమరీ చిప్‌లకు సంబంధించి ముడిసరుకు ఖర్చులు, పెరుగుతున్న రాగి, ప్లాస్టిక్, ఇతర ముడిసరుకుల ఖర్చులను కూడా పరిశీలిస్తున్నాయి. దీనివల్ల పూర్తిగా తయారీలో ఖర్చులు ఎక్కువగా మారుతున్నాయని కంపెనీ చెబుతున్నాయి. ఫలితంగా స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర పెద్ద గృహోపకరణాల కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉన్నాయి. వివిధ బ్రాండ్‌ల కింద టీవీలను సరఫరా చేసే తయారీ కంపెనీ ఇప్పటికే 7-10 శాతం మేర ధరలను పెంచుతున్నట్టు ప్రకటించగా, ప్రముఖ గృహోపకరణాల తయారీ కంపెనీ తన రిఫ్రిజిరేటర్లు, ఏసీల ధరలను 5-7 శాతం పెంచాలని చూస్తోంది. ఈ పెంపు ప్రభావాన్ని ప్రజలు రాబోయే వారాల్లో లేదా 2026 ప్రారంభంలో చూడవచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.




# సిరీస్ ఎవరి సొంతం!

### నేడు వైజాగ్‌లో భారత్, దక్షిణాఫ్రికా చివరి వన్డే

### గెలిచిన జట్టుకు దక్కనున్న సిరీస్ ఉత్సాహంగా సఫారీలు, ఒత్తిడిలో భారత్

### మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం



**విశాఖపట్నం:** భారత పర్యటనకు వచ్చిన ఏ విదేశీ జట్టయినా ఒకే టూర్‌లోని రెండు ఫార్మాట్ (టెస్టు, వన్డే)లలో మన టీమ్‌పై సిరీస్‌లు గెలుచుకోవడం 1986%-%87 తర్వాత మళ్లీ జరగలేదు. ఇప్పుడు అలాంటి మరో అవమానకర రికార్డును ప్రస్తుత భారత జట్టు నెలకొల్పే ప్రమాదం ఉంది. సఫారీల చేతుల్లో ఇప్పటికే టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌నకు గురైన టీమిండియా... ఇప్పుడు వన్డేల్లోనూ సిరీస్ కోల్పోకూడదని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఆఖరి పోరుకు రంగం సిద్ధమైంది. గత రెండు మ్యాచ్‌లలో ఫలితాన్ని 'టాస్' శాసించడంతో ఈ సారైనా టాస్ గెలవాలని భారత్ కోరుకుంటోంది. మ్యాచ్ కూడా గెలిచి రాహుల్ బృందం సిరీస్‌ను సాధిస్తుందా అనేది చూడాలి.

భారత్, దక్షిణాఫ్రికా మధ్య తొలి రెండు వన్డేలు హోరాహోరీగా సాగాయి. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లలో ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో గెలిచి ప్రస్తుతం 1%-%1తో సమంగా ఉన్నాయి. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ%-%వీడీసీఏ స్టేడియంలో జరిగే మూడో వన్డేలో ఇరు జట్లు తలపడనున్నాయి.

ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు చేతికి సిరీస్ చిక్కుతుంది. గత రెండు మ్యాచ్‌లలో ప్రదర్శనను బట్టి చూస్తే ఇరు జట్లు సమఉజ్జీలుగా కనిపిస్తున్నాయి. అయితే ఈ పర్యటనలో లభిస్తున్న వరుస విజయాలు దక్షిణాఫ్రికా బృందంలో మరింత ఆత్మవిశ్వాసం పెంచగా... స్వదేశంలో వన్డే సిరీస్‌ను కాపాడుకోవాల్సిన ఒత్తిడిలో భారత్ బరిలోకి దిగుతోంది.

**జైస్వాల్‌పై దృష్టి...**

తొలి రెండు మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించి కోహ్లి అద్భుత ఫామ్‌లో ఉండటం భారత్‌కు ప్రధాన సానుకూలాంశం. రోహిత్ తొలి మ్యాచ్‌లో చెలరేగగా, రుతురాజ్ గత మ్యాచ్‌లో సెంచరీతో సత్తా చాటాడు. కెప్టెన్ రాహుల్ నిలకడైన ఆటతీరు కనబరుస్తున్నాడు. అయితే ఈ టాప్%-%5లో జైస్వాల్ ఒక్కడే విఫలమయ్యాడు. చివరి మ్యాచ్‌లోనైనా అతను రాణించాల్సిన అవసరం ఉంది. జడేజా, సుందర్ కూడా చెప్పుకోదగ్గ ప్రభావం చూపలేపోయారు. కుల్దీప్ ఫర్వాలేదనిపించగా, పేసర్లు హర్షిత్, అర్‌ష్‌దీప్, ప్రసిధ్ భారీగా పరుగులు సమర్పించుకుంటున్నారు. ముఖ్యంగా ప్రసిధ్ గత మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైనా... టీమ్‌లో మరో ప్రత్యామ్నాయ పేస్ బౌలర్ అందుబాటులో లేకపోవడంతో అతడినే కొనసాగించక తప్పని పరిస్థితి. బౌలర్ల ప్రదర్శన పేలవంగానే ఉంటుండటంతో భారత్ విజయావకాశాలన్నీ బ్యాటర్ల ప్రదర్శనపైనే ఆధారపడి ఉన్నాయి.

**రెండు మార్పులతో...**


359 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి రెండో వన్డే గెలవడం సఫారీల పట్టుదలకు నిదర్శనం. చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతున్నా సరే... ఏ దశలోనూ జట్టు బ్యాటర్లు ఒత్తిడిని దరి చేరనీయలేదు. ప్రతీ ఒక్కరు పోరాడి సమష్టి ప్రదర్శనతో టీమ్‌ను విజయం వరకు తీసుకెళ్లారు. మార్క్‌రమ్ సెంచరీతో ఫామ్‌లోకి రాగా, బవుమా మిడిలార్డర్‌లో మూలస్థంభం. రెండు వన్డేల్లోనూ విఫలమైన డికాక్ తన అనుభవంతో చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడాలని టీమ్ ఆశిస్తోంది. బ్రీట్‌కే, బ్రెవిస్, యాన్సెన్, బాష్ నిలకడగా ఆడుతుండటం జట్టుకు ప్రధాన బలం. గత మ్యాచ్‌లో కండరాల గాయంతో మధ్యలోనే తప్పుకున్న జోర్జి, బర్గర్ ఈ మ్యాచ్‌కు దూరం కాగా... వారి స్థానాల్లో బార్ట్‌మన్, రికెల్టన్ జట్టులోకి వస్తారు.

**టాస్ గెలిచేనా!**

సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో మంచు ప్రభావం చాలా కనిపించింది. రాత్రి సమయంలో బౌలింగ్ బాగా కష్టంగా మారిపోతోంది. టాస్ గెలిస్తే మ్యాచ్ గెలిచినట్లే అనే పరిస్థితి వస్తోంది. కాబట్టి టాస్ నెగ్గిన జట్టు ముందుగా ఫీల్డింగ్ ఎంచుకోవడం ఖాయం. అయితే ఈ విషయంలో చాలా కాలంగా భారత్‌ను దురదృష్టం వెంటాడుతోంది. భారత్ వరుసగా గత 20 వన్డేల్లో టాస్ ఓడిపోయింది! 2023 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్ మ్యాచ్ తర్వాత భారత్ మళ్లీ టాస్ గెలవలేదు. ఈ సారైనా రాత మారుతుందా అనేది చూడాలి.

## స్పోర్ట్స్

### ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' రేసులో షఫాలీ



**దుబాయ్:** భారత మహిళల క్రికెట్ జట్టు ఓపెనర్ షఫాలీ వర్మ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' రేసులో నిలిచింది. మహిళల విభాగంలో నవంబర్ నెలలో ఆమె ప్రదర్శనకు గాను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) విడుదల చేసిన తుది జాబితాలో షఫాలీకి చోటు దక్కింది. భారత్ తొలిసారి మహిళల వన్డే ప్రపంచకప్ గెలుపొందడంలో షఫాలీ కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో ఆమె 87 పరుగులతో పాటు రెండు కీలక వికెట్లు తీసింది. ప్రతీక రావల్ గాయపడటంతో అనూహ్యంగా సెమీస్, ఫైనల్ ఆడే అవకాశం దక్కగా ఏకంగా ఆల్‌రౌండ్ షోతో భారత వరల్డ్‌కప్ స్టార్ అయ్యింది. తాజాగా అవార్డు రేసులోనూ ఉంది. ఆమెతో పాటు ఈ అవార్డు కోసం ఈషా ఒజా (యూఏఈ), తిపత్చా పుతవాంగ్ (థాయ్‌లాండ్)లు కూడా పోటీ పడుతున్నారు. ఐసీసీ ప్రారంభించిన మహిళల ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీలో (బ్యాంకాక్)లో వీళ్లిద్దరు నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇక పురుషుల విభాగంలో నవంబర్ నెలకు గాను సఫారీ స్పిన్నర్ హార్మర్, బంగ్లాదేశ్ బౌలర్ తైజుల్ ఇస్లామ్, పాకిస్తాన్ ఆల్‌రౌండర్ నవాజ్‌లు ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డు రేసులో ఉన్నారు. భారత గడ్డపై జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా నెగ్గడంలో హార్మర్ కీలక భూమిక పోషించాడు.

# అవకాశాన్ని ఆంధ్రకింగ్ వాడుకుంటాడా




రివ్యూస్, పబ్లిక్ టాక్ బాగున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయిన ఆంధ్రకింగ్ తాలూకా రెండో వారం నుంచి పికప్ ఆశిస్తున్నామని హీరో రామ్ తో పాటు టీమ్ మొత్తం అదే కాన్ఫిడెన్స్ చూపించడం తెలిసిందే. అయితే అఖండ 2 తాండవం పెద్ద ఎత్తున రిలీజ్ ఉండటంతో రామ్ చెప్పింది జరగదేమో అనుకున్నారందరూ. కానీ అనూహ్యంగా బాలయ్య సినిమా చివరి నిమిషంలో వాయిదా పడటంతో తెలుగు రాష్ట్రాల్లో వందలాది స్క్రీన్లకు అత్యవసరంగా ఫీడింగ్ అవసరమయ్యింది. దీంతో వారం చాలనుంకుని తీసేసిన థియేటర్లలో సైతం ఆంధ్రకింగ్ తాలూకాని కొనసాగించబోతున్నట్టు ట్రేడ్ సమాచారం.సరే ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు ఆంధ్రకింగ్ తాలూకా ఏ మేరకు పికప్ అందుకుంటుందనేది చూడాలి. అఖండ 2 ఉందనే ఉద్దేశంతో ఇతర నిర్మాతలెవరూ తమ రిలీజులు ప్లాన్ చేసుకోలేదు. పోటీలో ఇబ్బంది అవుతుందని భావించి డిసెంబర్ 12కు వెళ్లిపోయారు. సో ఆడియన్స్ కి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. మరీ అనూహ్యంగా కాకపోయినా డీసెంట్ గా పుంజుకున్నా ఆంధ్రకింగ్ తాలూకాకు కొత్త వీకెండ్ కలిసి వస్తుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కాస్త కదిలిస్తే మెరుగైన నెంబర్లు చూడొచ్చు. మైత్రి బృందం సరికొత్త ప్రమోషన్ ప్లాన్ లో ఉన్నట్టు అంతర్గతంగా వినిపిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఆంధ్రకింగ్ తాలూకాకి ఇది లాస్ట్ ఛాన్స్. మార్పు చూపించకపోతే ఇక చేతులు ఎత్తేసినట్టే. ఎందుకంటే డిసెంబర్ 12 కొత్త సినిమాలున్నాయి. ఒకవేళ సమస్య పరిష్కారం అయితే అఖండ 2నే రావొచ్చు. ఆపై ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఇంకెలాంటి అవకాశాలు ఉండవు.

# నటనకు అవకాశం ఉన్న పాత్ర చేశా



హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యామిని భాస్కర్ మీడియాతో ముచ్చటించారు. ''నర్తనశాల' తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ ఈ కథ చెప్పాడు. డైవర్స్ తీసుకున్న అమ్మాయి, తనకు ఒక పిల్లాడు కూడా వుంటాడు. ఈ క్యారెక్టర్ చేస్తావా అని అడిగారు. కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. తర్వాత డైరెక్టర్ వరుణ్‌ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను. పర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డితో పోలికలు ఉన్నాయని చాలా మంది అన్నారు. అయితే పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్ధార్థ ఈ రెండు క్యారెక్టర్స్ టోటల్ డిఫరెంట్. ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బతకాలను కుంటుంది. ఇదే సమయంలో సిద్ధార్థకి బ్రేక్ అప్ అయి ఉంటుంది. తను అన్ని వదిలేసి ఒక బస్తీలో ఉండడానికి వస్తాడు. అక్కడ మేము కనెక్ట్ అవుతాము. అప్పుడు ఒక ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటీఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది' అని కథానాయిక యామిని భాస్కర్ చెప్పారు.

# అన్నగారు వచ్చేలా లేరు



నిర్మాతలకు వచ్చే ఆర్థిక చిక్కులు పెద్ద రిలీజులను ఎంత ఇబ్బంది పెడతాయో అఖండ 2 విషయంలో చూస్తున్నాం. అయితే ఇలాంటి ప్రాబ్లమ్స్ మనకే కాదు పక్క రాష్ట్రాల ప్రొడ్యూసర్లు సైతం ఫేస్ చేస్తున్నారు. కార్తీ హీరోగా రూపొందిన వా వతియార్(తెలుగులో అన్నగారు వస్తారు) డిసెంబర్ 12 విడుదల కావాల్సి ఉంది. ఆ మేరకు అధికారిక ప్రకటన ఇచ్చి ప్రమోషన్లు మొదలుపెట్టారు. కానీ ఈలోగా మదరాసు హై కోర్టు దాన్ని ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి తనకు రావాల్సిన 21 కోట్ల 78 లక్షలకు సంబంధించి కేసు వేయడంతో ఇప్పుడీ చిక్కుముడి వచ్చింది. ఆ సొమ్మును చెల్లిస్తే అన్నగారు వస్తారుకి రూట్ క్లియర్ అవుతుంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా కంగువ నుంచే పలు ఇబ్బందులు పడుతున్న వైనం గురించి మీడియాలో చాలా కథనాలు వచ్చాయి. అది డిజాస్టర్ కావడం తీవ్ర ప్రభావం చూపించింది. రెండో భాగం ఆగిపోయింది. స్వయంగా సూర్య బంధువు కావడంతో ఇప్పటిదాకా ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకోలేదు. నిజానికి అన్నగారు వస్తారు చాన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తోంది. ఏదోలా అన్ని క్లియర్ చేసుకుని డిసెంబర్ కు రెడీ అయ్యారు. తీరా చూస్తే ఇప్పుడీ ట్విస్టు మళ్ళీ ఆగిపోయేలా చేసింది. ఇంకో వారం టైం ఉంది కాబట్టి పరిష్కారం చేస్తారేమో. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన అన్నగారు వస్తారుకి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. కామెడీ టచ్ ఉన్న పోలీస్ ఆఫీసర్ గా కార్తీ ఇందులో విక్రమార్కుడు తరహా పాత్ర చేశాడు. ప్రోమోలు చూస్తే అదే అనిపిస్తోంది. ఇప్పటికైతే కార్తీ దీని గురించి స్పందించలేదు.



# సాయిపల్లవి నిర్ణయాలు అందుకే ఆలస్యం

గ్లామర్ షో చేయకుండా నటననే నమ్ముకుని హీరోయిన్ గా నెగ్గుకురావడం చాలా కష్టం. రెగ్యులర్ పాత్రలకు దూరంగా ఉంటానంటే కెరీర్ ముందుకు వెళ్ళదు. కానీ ఈ థియరీ తప్పని రుజువు చేసిన నాయికగా సాయిపల్లవి స్థానం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. రామాయణలో సీతగా నటించిన తర్వాత తను కొత్తగా కమిట్ అయిన ప్రాజెక్టులు లేవు. రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ నిర్మించబోయే సినిమాలో తనను అడిగారట కానీ ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెన్నై టాక్. పారితోషికంగా పదిహేను కోట్లు అడగటంతో పాటు కాసిన్ని ఎక్కువ డిమాండ్లు పెట్టినందు వల్లే పెండింగ్ లో ఉందనే గాసిప్ తిరుగుతోంది.ఇది కాకుండా వెట్రిమారన్ తీస్తున్న అరసన్ కోసం సాయిపల్లవినే అడిగారట. పెర్ఫార్మన్స్ అవసరమైన క్యారెక్టర్ కావడంతో ఆమె మీదే హీరో శింబు సైతం ఆసక్తి చూపించాడట. ఇది కూడా ఇంకా తేలలేదు. నాలుగు వేల కోట్ల బడ్జెట్ తో రూపొందిన రామాయణలో తన పాత్ర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తేవడం ఖాయమని నమ్ముతున్న సాయిపల్లవి ఆపై చేయబోయే సినిమాల విషయంలో తొందరపడకూడదని భావిస్తోందట. అందుకే డెసిషన్లు లేట్ అవుతున్నాయని సన్నిహితుల మాట. రామాయణ మొదటి భాగం పూర్తయిపోయింది. సెకండ్ పార్ట్ కొంచెం అవ్వగా మిగిలింది త్వరలోనే రీ స్టార్ట్ చేయబోతున్నారు. లైఫ్ టైం సీత లాంటి రోల్స్ చేశాక ఏ హీరోయిన్ అయినా డోలాయమానంలో పడటం సహజం. అయితే ఆదిపురుష్ తర్వాత కృతి సనన్, శ్రీరామ రాజ్యం తర్వాత నయనతార తమ రెగ్యులర్ పంథాలో హీరోయిన్లుగా కొనసాగుతున్నారు.



# అందమైన అనుబంధానికి ప్రతీక..

హీరో నాగ శౌర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. గురువారం మేకర్స్ సినిమాలోని 'పొమ్మంటే..' అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన ఈ పాట మెలోడీ, ఎమోషన్‌తో ఆకట్టుకుంది. విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు. గాయకులు విజయ్ యేసు దాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్‌తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్‌గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్‌గా కనిపించారు. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్ అని చిత్రయూనిట్ తెలిపింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com